# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 7, నవంబర్ 2023 — 16 పేజీలు


### పోలీంగ్ కేంద్రాల

## పేర్లను నిశితంగా పరిశీలించాలి

**ఓటర్ స్లిప్పులు ప్రతి ఒక్కరికి అందేలా ప్రణాళికా బద్ధంగా చర్యలు**
**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా**




*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఉన్న పోలీంగ్ కేంద్రాల పేర్లు, చిరునామాలు మరోసారి సరి చూసుకోవాలని, అభ్యంతరాలు ఉంటే వెంటనే సంబంధిత మండల తహశీల్దార్‌కు తెలియజేయాలని జిల్లా కలెక్టర్,

16లో..




వివరాలు 2లో..

### నువ్వా... నేనా..!

### కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్

### మూడో స్థానంలో బిజెపి




## ఓరుగల్లులో 'పోరు'.....

# హోరాహోరి

*ప్రభాతవార్త ప్రతినిధి, హన్మకొండ*

ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్ది తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ సమీకరణలతో పాటు తాజా రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో చారిత్రాత్మకమైన ఓరుగల్లులో రాజకీయ పార్టీల మధ్య ఎన్నికల పోరు రసవత్తరంగా మారింది. 2014, 2018 రెండు పర్యాయాల్లో జరిగిన ఎన్నికల్లో ఓరుగల్లు ఓటర్లు గులాబి పార్టీకి పట్టం కట్టిన విషయం విధితమే. కాగా మూడో సారి సైతం తమకే పట్టం కడుతారని హ్యాట్రిక్ సాధించి తెలంగాణలో తామే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని భావించిన గులాబి పార్టీకి తాజా పరిస్థితులు మింగుడు పడటం లేదు. తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకతతో పాటు రాష్ట్రంలో కాంగ్రెస్‌కు వీస్తున్న గాలి నేపథ్యంలో ఉమ్మడి ఓరుగల్లు జిల్లాలో కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్య నువ్వా నేనా అనే విధంగా గట్టి పోటి నెలకొంది.కాగా బిజెపి మూడో స్థానంలో నిలుస్తుందని చర్చ జరుగుతుంది. ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలోని 12 నియోజకవర్గాల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్, పార్టీలు తమదైనశైలిలో ఎన్నికల ప్రచారాన్ని స్పీడు పెంచుతూ హోరెత్తిస్తున్నాయి. కొన్ని నియోజకవర్గాల్లో బిజెపి సైతం ప్రచారాన్ని ముమ్మరం చేసినప్పటికి పోటీ ఈ సారి మాత్రం కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్యనే గట్టి పోటి ఉంటుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీలు ప్రజల్లోకి వెళ్లగా ఆ పథకాల వైపు ప్రజలు మొగ్గుచూపుతున్నట్లు తెలు స్తుంది. అధికారం చేపడుతామని భావించిన గులాబి పార్టీకికాంగ్రెస్ అదిష్టానం ఆచితూచి గట్టి అభ్యర్థులను ఎంపిక చేయడంతో బిఆర్ఎస్ అభ్యర్థులకు జిల్లాలో ముచ్చెటమలు పడుతున్నాయి. గతంలో

16 పేజీలో...

## మరోసారి నన్ను...

# ఆశీర్వదించండి

2లో..

- నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేశా
- ఈనెల 10న భారీ ఎత్తున నామినేషన్ వేస్తా
- పలు ఆలయాల్లో మంత్రి ప్రత్యేక పూజలు
- ఎమ్మెల్యే అభ్యర్థిగా మొదటిసెట్ నామినేషన్ దాఖలు చేసిన మంత్రి దయాకర్‌రావు

*పాలకుర్తి, నవంబరు 6 ప్రభాతవార్త :*

పాలకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా రాష్ట్ర పంచాయతీరాజ్‌వాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సోమవారం నియోజకవర్గ కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి రోహిత్‌సింగ్‌కు తన మొదటిసెట్ నామినేషన్ పత్రాలను అందచేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ తాను ఎన్నికల్లో మొదటిసారి పాలకుర్తిలో నిలబడినప్పుడు కాంగ్రెస్ గాలి ఉన్నా ప్రజలు నన్ను

## మానుకోట మున్సిపాలిటిలో ఓటింగ్ శాతం

# పెరగాలి

2లో..



**జిల్లా కలెక్టర్ శశాంక**

*మహబూబాబాద్, నవంబర్6, ప్రభాతవార్త*

మహబూబాబాద్ మున్సిపాలిటిలో ఓటింగ్‌శాతం పెరుగాల్సిన అవసరం ఉందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక తెలిపారు. సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్నికల స్వీప్ కార్యక్రమంలో భాగంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్వీప్ నోడల్ అధికారి కళాశాల విద్యార్థులతో భారీ ర్యాలీని చెపట్టగా కలెక్టర్ పచ్చజెండా ఊపి ప్రారంభించారు. అనంతరం కలెక్టర్

## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా రాజకీయ పార్టీలు

# సహకరించాలి

**ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

2లో..

*ములుగు, నవంబర్ 6, ప్రభాతవార్త*

ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా రాజకీయ పార్టీలు సహకరించాలని ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కలెక్టరేట్‌లో సోమవారం వివిధ

## భారాస'తోనే....

# సుస్థిర పాలన

- ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి
- అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి..
- ప్రచారానికి భారీగా తరలి వచ్చిన ఓటర్లు
- గ్రామ గ్రామాన మహిళల ఆశీర్వాదం



*చిట్యాల, నవంబర్ 6, ప్రభాతవార్త*

భారాస పాలనతోనే తెలంగాణ రాష్ట్రం సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుందని భూపాలపల్లి ఎమ్మెల్యే, భారస అభ్యర్థి గండ్ర వెంకట రమణా రెడ్డి స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మండలంలోని దూతుపల్లి, లక్ష్మీపురం తండా, ఒడితల, పాశిగడ్డ తండా, కొత్తపేట, గోపాలపురం గ్రామాలలో పర్యటంచి ముమ్మర ప్రచారం చేపట్టారు. ప్రచారం సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు ఘనంగా స్వాడగతం పలికి హారతులు ఇచ్చి

# మానుకోట మున్సిపాలిటిలో ఓటింగ్ శాతం పెరగాలి

**మొదటి పేజి తరువాయి :**

కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాల్లో గ్రామీణ ప్రాంతాలలో అత్యధిక ఓటుశాతం నమోదై మహబూబాబాద్ మున్సిపాలిటిలో కేవలం 60శాతం మాత్రమే ఓటు నమోశాతం నమోదైందని ఇది సామాజిక రుగ్మతగా పెర్కొన్నారు. ఈ ప్రాంతం నుండి ఇతర ప్రాంతాలకు దినసరి పనుల నిమిత్తం వలసపోయే ప్రజలు ఓటుహక్కు తప్పనిసరిగా వినియో గించు కోవాలన్నారు. ఎన్నికలలో ఒత్తిడితో ప్రలోభాలకు లొంగిపోరాదని ఐదేళ్ల భవిష్యత్తు తాత్కా లిక తాయిలాలకు ప్రలోభాలకు తాకట్టుపెట్టడం సమంజసం కాద న్నారు. మనం కొరుకున్నవి మన భవిష్యత్తు పురుగతి ఆశలు అను కున్నట్లు నెరవేరాలంటే మన ఓటుహక్కు మనం వినియో గించు కోవాలన్నారు. మహబూ బాబాద్‌న నియోజకవర్గంలో




283పోలింగ్ కేంద్రాలు ఉండగా అందులో 113పోలింగ్ స్టేషన్‌లో మహబూ బాబాద్ మండలం మున్సి పాలిటిలో ఉన్నాయన్నారు. 100శాతం ఓటింగ్‌కు ప్రతి ఒక్కరు నైతికంగా బాధ్యత తీసుకోవాలని అన్నారు. అత్యధిక ఓటింగ్ నమోదు కొరకు చేపట్టిన ర్యాలీ ప్రభుత్వ జూని యర్ కళాశాల నుండి అండర్ బ్రిడ్జి మీదుగా కోర్టు వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి సన్యాసయ్య, జెడ్పి సీఈవో రమాదేవి, మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి, మున్సి పల్ డిఈ ఉపేందర్, సిడిపివో డేబోరా, డిఎస్పి సత్యనారాయణ, సిఐ సతీష్, జిల్లా ఎన్నికల అధికారులు, ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు సులోచన, స్నేహ బిందు, అనురాధ, శిరీష, కళాశాలల విద్యార్థిని విద్యార్థులు, అధ్యా పకులుపాల్గొన్నారు.

# ఓరుగల్లులో ‘పోరు’ హోరాహోరి

**మొదటి పేజి తరువాయి :**

మాదిరి గానే వార్ వన్‌సైడ్ అని భావించిన అభ్య ర్థులు తాజా మాజీ ఎమ్మె ల్యేలు కాంగ్రెస్ అభ్యర్థుల నుండి గట్టిపోటి ఎదుర్కొంటు న్నారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫేస్టోకు దీటుగా తమ మ్యానిఫేస్టో ఉంటుందని గులాభి అధినేత కేసిఆర్ భావించి నప్పటికి ప్రజలు దాసిని విశ్వసించడం లేదనే చర్చ బలంగా వినిపిస్తుంది. కాగాఓరుగల్లులో జరుగుతున్న హోరాహోరి ప్రచారాన్ని చూస్తే ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీకి గ్రౌండ్ లెవల్‌లో వస్తున్న గ్రాఫ్ రోజు రోజుకు పెరుగుతుందనే వాదనలు బలపడుతున్నాయి.



ఉమ్మడి జిల్లాలో మొత్తం 12 నియోజకవర్గాలు ఉండగా ఇందులో సగానికి పైగా కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగు తున్నప్పటికి అది పాలపొంగే అని ఎన్నికల నాటికి ప్రజలు బిఆర్ఎస్ పార్టీకే మొగ్గు చూపుతారని మళ్లి తనకే పట్టం కడుతారని బిఆర్ఎస్ అభ్యర్థులు గులాభి నేతలు మేకపోతు గాంబీర్యం ప్రదర్శిస్తూ పైకి చెబుతున్నప్పటికి గులాభి అభ్యర్థుల లోపల మాత్రం గుబులు నెలకొంది. కాగా ఇరు పార్టీల మధ్య హోరా హోరిగా జరుగుతున్న ప్రచార సరళిని అభ్యర్థులను సైతం ఓటర్లు నిషితంగా పరిశీ లిస్తున్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో ఓటర్లు ఏ పార్టీ వైపు మొగ్గు చూపుతారో వేచి చూడాల్సిందే.

# మరోసారి నన్ను ఆశీర్వదించండి

**మొదటి పేజి తరువాయి :**

ప్రజలు నన్ను గెలి పించారని, రెండవసారి తెలంగాణ ఉద్యమం ఉధృతంగా సాగుతున్న సమయంలో ప్రతిపక్ష పార్టీ అయిన నన్ను గెలిపించారని, మూడవసారి టీఆర్ఎస్ అభ్యర్థిగా పోటిచేస్తే గెలిపించి మంత్రిని చేశారన్నారు. మరల ఇప్పుడు కూడా నామినేషన్ వేశానని, ఈ ఎన్నికల్లో కూడా పాలకుర్తి ప్రజలు తనను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపిస్తే పాలకుర్తి ప్రజల రుణం తీర్చుకుంటానని తెలిపారు. మీకు కష్టకాలంలో తోడున్నానని, మీకు వెన్నంటి ఉంటానని, ఎన్నికలప్పుడు వచ్చే ప్రతిపక్ష నాయకులను ప్రజలు నమ్మొద్దని సూచించారు. రాష్ట్రంలో మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, సీఎం కేసీఆర్ హయాంలో బంగారుతెలంగాణగా అభివృద్ధి జరిగిందన్నారు. సీఎం కేసీఆర్ సహకారంతో పాలకుర్తిని రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చి దిద్దానని తెలిపారు. గత పాలకుల హయాంలో పాలకుర్తి అభివృద్ధి శూన్యమని, పాలకుర్తిలో యాభై పడకల దవఖాన మంజూరు చేయించానని, రాష్ట్రంలో అత్యధిక డబుల్ బెడ్‌రూంలు పాలకుర్తి నియోజక వర్గంలో కట్టించినట్లు తెలిపారు. కొన్ని గ్రామాలలో పాలకుర్తి, బొమ్మెర, వల్మిడిలను కలిపి టూరిజం హబ్‌గా తీర్చిదిద్దానన్నారు. వల్మిడి దేవస్థానాన్ని మరో భద్రాద్రిగా తీర్చిదిద్ది వేయికోట్లతో రోడ్లను భాగుచేయించానన్నారు. గ్రామాలను కడిగిన ముత్యంలా చేశానన్నారు. ఈనెల 10న మరోసారి కార్యకర్తలతో నాయ కులతో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి నామినేషన్ వేస్తాన న్నారు. ఆ కార్యక్రమంలో మంత్రులు



హరీష్‌రావు, సత్యవతి రాథోడ్, ఎంపీ దయాకర్, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి తదితరులు హాజరవుతారని తలెఇపారు. మరోసారి తనను గెలిపిస్తే ఇల్లులేని పేదవాడికి గృహలక్ష్మీతో ఇల్లు కట్టిస్తానన్నారు. గ్రామంలో ఉన్న యువతకు నిరుద్యోగులకు ప్రత్యేక శిక్షణ ఇప్పించి ఊరికి ఒక వందమందికి ఉద్యోగాలను కల్పిస్తానన్నారు. తోడుగా ఉండండి నన్ను మరోసారి గెలిపిస్తే బంగారు పాలకుర్తిని చేసే బాద్యత నాధి అని తెలిపారు. మంచుప్పుల గ్రామంలో ముదిరాజుల విషయంలో కాంగ్రెస్ పిచ్చిగాచిల్లర ప్రచారాలు చేస్తుందని, వారి హక్కుగా ఉన్న చెరువును ఏదో చేశానని, నాపై బురద జల్లుతున్నారని, ముదిరాజ్‌లకు చేపలను అందించి వారిని ఆర్థికంగా ఎదగడానికి కృషిచేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం సీఎం కేసీఆర్ అన్నారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడు కుంటానని, నాకోసం 24రోజులు కష్ట పడండి మీ కోసం నేను ఐదేళ్లు కష్టపడు తానన్నారు. అంతకు ముందు మంత్రి దయాకర్‌రావు ఆయన సతీమణి ఉషాదయాకర్ రావుతో కలిసి హన్మ కొండలోని హనుమాన్, సాయిబాబా ఆలయాలు, ఐనవోలు మల్లికార్జున స్వామి ఆలయం, తమ ఇంటి ఇలవేల్పు యాద గిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం, తొర్రూరు దర్గా, పాలకుర్తి శ్రీసోమేశ్వరలక్ష్మీ నరసింహస్వామి వారి పాదాల వద్ద నామినేషన్ పత్రాలుపెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా వేదపండితులు ఆశీర్వచనం చేశారు. సమావేశంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గూటికి బిఆర్ఎస్ వైస్ఎంపి

*హసన్‌పర్తి నవంబర్ 06 ప్రభాతవార్త:*

హసన్‌పర్తి మండల పరిషత్ ఉపాధ్యక్షులు బండ రత్నాకర్ రెడ్డి హస్తం గూటికి చేరనున్నట్లుగా మండల పార్టీ నాయకుల మధ్య చర్చ జోరుగా సాగుతుంది. సోమవారం మండలంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ర్యాలీ సంధర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి కెఆర్ నాగరాజుతో మంతనాలు జరపినట్లుగా బిఆరెస్ నాయకుల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. గత కొన్నిరోజులుగా స్థానిక కాంగ్రెస్ నాయకులు రహస్య మంతనాలు జరిపి ర్యాలీ సంధర్భంగా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోడానికి ముహూర్తం కరారు చేసినట్లు తెలుస్తుంది. ఈ మధ్య కాలంలో అధికార పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా కనిపించక పోవడం



దూరదూరంగా ఉండడం సోమవారం బండ రత్నాకర్ రెడ్డి ఇంటికి వెల్లి నాగరాజు పుష్పగుచ్ఛం ఇచ్చి ఆహ్వానించినట్లుగా కాంగ్రెస్ వర్గాలు చెప్పడం చూస్తుంటే కారుదిగి హస్తం గూటికి త్వరలో చేరుతారనే ప్రచారం ఆజ్యం పోసుకుంటుంది.

# ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా రాజకీయ పార్టీలు సహకరించాలి

**మొదటి పేజి తరువాయి :**



రాజకీయ పార్టీలతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థులు ప్రచారం సందర్భంగా సభలు, ర్యాలీలు, సమావేశాలు, వాహనాల అనుమతి తీసుకోవాలని అన్నారు. వార్త పత్రికలు, ఈ పేపర్లు, టెలివిజన్ చానెల్‌లు, స్థానిక కేబుల్ నెట్ వర్క్‌లు, సోషల్ మీడియా, ఇతర ఆడియో వీడియో విజువల్ మీడియాలతో సహా ప్రకటనలను ఎంసీఎంసీ నుండి ముందస్తు అనుమతులు తప్పని సరిగా తీసుకోవాలని తెలిపారు. 109 ములుగు నియోజకవర్గ పరిధిలో 9 మండలాలు, వాజేడు, వెంకటాపురం 119 భద్రాచలం పరిధిలో వస్తున్నాయని, ఈ మండలాల్లో అనుబంధ పోలింగ్ కేంద్రాల ఏరా ్పటు గురించి, చేంజ్ ఆఫ లొకేషన్ గురించి, చేంజ్ ఆఫ్ నామన్‌క్లేచర్ గురించి ఐదు కిలోమీటర్ల కంటే దూరంగా ఉన్న ఓటర్ల కోసం అదనపు పోలింగ్ కేంద్రాల నిర్వహణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, నామినేషన్ దాఖలు చేయు అభ్యర్థి ఎన్నికల నియమావళికి లోబడి ఉండాలని, నామినేషన్ దాఖలు చేసే సమయంలో స్వీకరణ కేంద్రానికి 100 మీటర్ల రేడియస్ లోపు నామినేషన్ దాఖలు చేయు అభ్యర్థితో 5 మందికి అనుమతి ఉంటుందని, మొత్తం వాహనాలు 3 వాహనాలకు అనుమతి ఉంటుందని కలెక్టర్ తెలిపారు.

## కష్టజీవుల నేత బహుజన బిడ్డ గడ్డం నాగార్జునను ఆదరించండి

**-ఎంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి**

*ప్రభాతవార్త-బాలసముద్రం:*




కష్టజీవుల పక్షపాతి బహుజన బిడ్డ నిరంతరం పేదల కోసం పరితపించి పోరాడే ఎంసిపిఐ(యు) వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి గడ్డం నాగార్జునను ఆదరించి గెలిపించాలని పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపునిచ్చారు.సోమవారం బిఎల్ఎఫ్ బలపరిచిన ఎంసిపిఐ(యు) అభ్యర్థి గడ్డం నాగార్జున నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా హనుమకొండ పట్టణంలోని వేయి స్తంభాల గుడి నుండి భ్యారీ ర్యాలీ నిర్వహించారు.అంతకుముందు జరిగిన అధ్యక్షతను ఏర్పాటు చేసిన సమావేశంలో గాదగోని రవి మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీలో ప్రజల పక్షాన మాట్లాడే గొంతు కరువైందని సామాజిక న్యాయం కొరవడిందని మతోన్మాదం హెచ్చరిల్లుతున్నదని రాష్ట్రంలో అప్పులు లక్షలాది కోట్లు పెరిగి పేదలపై బారాలు వేస్తూ నిత్యవసర ధరలు పెంచుతున్నారని ఇలాంటి పరిస్థితుల్లో వామపక్ష సామాజిక శక్తులు పుంజుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అందుకోసమే ఎంసిపిఐ(యు) కృషి చేస్తుందని ఆ దిశలో రాష్ట్రంలో బహుజన లెఫ్ట్ ఫ్రంట్ ఆధ్వర్యంలో అన్ని స్థానాలకు పోటీ చేయాలని నిర్ణయించినట్లు అందులో భాగంగానే సమర్థుడైన ప్రజా ఉద్యమకారుడు గడ్డం నాగార్జునను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అసెంబ్లీ బరిలో దింపినట్లు నియోజకవర్గ ఓటర్లు చైతన్యవంతంగా ఆలోచించి ఓటు వేయాలని గడ్డం నాగార్జునను గెలిపించి ప్రశ్నించే గొంతును అసెంబ్లీకి పంపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి, వరంగల్ హనుమకొండ పార్టీ జిల్లా కార్యదర్శులు ఎన్‌రెడ్డి హంసారెడ్డి, పేదారపు రమేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు మాస్ సావిత్రి, నిల రవీందర్, నర్ర ప్రతాప్, కుసుంబ బాబురావు, వంగల రాగసుధ, కనకం సంధ్య, జిల్లా నాయకులు కన్నం మొగిలి, శ్రీనివాస రావు, చీపురు ఒదయ్య, వెంకన్న, మంద భద్రయ్య, కందికొండ కుమారస్వామి, ఎండి ఇస్మాయిల్, గడ్డం సుధారాణి, వెన్నెల, జూలూరు ఇందు, మణిమాల అశ్విని, పార్వతి, లావణ్య, రాధిక, మొ గిలి, కుమార్, మల్లేష్, సుధాకర్, రవి దాదాపు 150 మంది తదితరులతో పాటు పేదలు పాల్గొన్నారు.



# లైన్‌తండాలో వ్యక్తి అనుమానాస్పద మృతి

**పథకం ప్రకారం జరిగిన హత్యే అని ప్రచారం**

**గూడూరు, నవంబర్ 6, ప్రభాతవార్త**

మండలంలోని కోబల్‌తండా శివారు మూడుగుడిసెల లైన్‌తండాలో కేలోతు బాలు (41) అనే వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన సోమవారం జరిగింది. తండావాసుల కథనం ప్రకారం తండాకు చెందిన బాలు గత కొన్ని సంవత్సరాలుగా భార్య పిల్లలతో కలిసి జీవనోపాధి కొరకు హైదరాబాద్‌లో ఉంటున్నాడు. కాగా ఈనెల 5న తండాకు వచ్చిన బాలు ఆరోజు రాత్రి తన ఇంట్లో పడుకున్నాడు. తెల్లవారేసరికి అనుమానాస్పద స్థితిలో మృతి చెంది ఉండడంతో సమాచారం అందుకున్న సిఐ ఫణిధర్, ఎస్‌ఐ రాణాప్రతాప్‌లు సిబ్బందితో అక్కడికి చేరుకొని మృతదేహాన్ని, పరిసరాలను పరిశీలించారు. అక్కడ ఉన్న మొబైల్స్ స్వాధీన పరచుకున్నట్లు తెలిసింది. ఆ రాత్రి బాలుతో పాటు మరి కొందరు కూడా అతని వెంట ఇంట్లో ఉన్నట్లు తండావాసులు చూసినట్లు చెపుతున్నారు. తెల్లవారే సరికి బాలు మృతి చెంది ఉండడం, వెంట ఉన్నట్లుగా భావిస్తున్న వ్యక్తులు లేకపోవడం బాలుది ఓ పథకం ప్రకారం జరిగిన హత్యగా తండావాసులు అనుమానిస్తున్నారు. కాగా మృతుడి తల్లి మంగి కూడా తన కుమారుడి మృతిపై తనకు అనుమానం ఉందని ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాలు మృతిని అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఎస్‌ఐ రాణాప్రతాప్ తెలిపారు. మృతదేహాన్ని గూడూరు పోస్టుమార్టం గదిలో భద్రపరచినట్లు తెలిపారు.



## విశ్వరూప సభను విజయవంతం చేయాలి

**నల్లబెల్లి, నవంబర్ 6, ప్రభాతవార్త**

మాదిగల విశ్వరూప సభను ఈ నెల 11న హైదరాబాద్‌లో జరుగుతుందని ఈ సభకు మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎంఎస్‌పి పార్టీ జాతీయ నాయకుడు కల్లెపెల్లి ప్రణయ్‌దీప్‌మాదిగ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని సోమవారం సభకు సంబందించిన కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సభకు మాదిగలు, మాదిగ ఉప కులాలు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, పరికి కోర్నేల్, నాగెల్లి అనిల్, కోట దేవిడ్, మనుగొండ ప్రసాద్, బొట్ల నరేష్, సిద్దు, బాబు, సూర్యపవన్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి చిరునామా బిఆర్ఎస్ ప్రభుత్వం

**– ఎమ్మెల్యే పెద్ది**

**నల్లబెల్లి, నవంబర్ 6, ప్రభాతవార్త**



60 ఏండ్ల కాంగ్రెస్ కాంగ్రెస్ పరిపాలనలో జరగని అభివృద్ధి పదేండ్లలోనే బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిందని, అందుకే అభివృద్ధికి చిరునామా బిఆర్ఎస్ ప్రభుత్వమని నమ్మి వివిధ పార్టీల కార్యకర్తలు నాయకులు బిఆర్ఎస్ వైపు చూస్తున్నారని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని మేడపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన ఐదు కుటుంబాలతో పాటు మరికొందరు ఎమ్మెల్యే పెద్ది సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో సోమవారం చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పెద్ది ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో రాభోయేది మరో మారు బిఆర్ఎస్ ప్రభుత్వమే అని అందరికి రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించేది సైతం బిఆర్ఎస్ ప్రభుత్వమే అని నమ్మి కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీలోకి వస్తున్నారని ఆయన గుర్తు చేశారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకోవడం తన బాధ్యతని ఆయన హామి ఇచ్చారు. వీరి వెంట మేడపల్లి సర్పంచ్ లావుడ్య తిరుపతి, పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుద్ఘాతానికి గురై ఆర్ఎంపి మృతి

**కేసముద్రం రూరల్, నవంబర్ 6, ప్రభాతవార్త**

విద్యుత్‌ఘాతానికి గురై ఆర్ఎంపి వైద్యుడు మృతిచెందిన సంఘటన మండలంలోని కొరు కొండపల్లి గ్రామంలో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన ఆర్ఎంపి వైద్యుడు ఎర్రం వెంకటాచలం(62) గ్రామంలో వైద్య సేవలను ముగించుకొని ఇంటికి వచ్చి స్నానం చేయాలని మోటారు వేసే క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్‌ఘాతానికి గురై అక్కడికక్కడే మృతిచెందాడు. అతనికి భార్య విజయ, కుమారుడు ప్రవీణ్‌కుమార్, కుమార్తె ఉన్నారు.



కుమారుని పిర్యాదు మేరకు ఎస్సై తిరుపతి కేసునమోదు చేసుకొని మృతదేహాన్ని పోసు ్టమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కాగా నిత్యం ప్రజల్లో తిరుగుతూ అనేక సంవత్సరాలుగా ప్రజలకు వైద్యసేవలు అందించే వెంకటాచలం హఠాత్తుగా మరణించడంతో కోరుకొండపల్లి గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

# పెద్ది గెలుపే మా లక్ష్యం : బట్టు సాంబయ్య

**నల్లబెల్లి, నవంబర్ 6, ప్రభాతవార్త**

నర్సంపేట నియోజకవర్గాన్ని అనతి కాలంలో అభివృద్ధి చేసిన రైతు పక్షపాతి నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలుపే లక్ష్యమని దళిత విద్యావంతుల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టు సాంబయ్య పేర్కొన్నారు. మండలంలోని బోల్లోనిపల్లి గ్రామంతో పాటు మరికొన్ని గ్రామాలలో ఎస్సీ సెల్ మండల టీమ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల మోసపూరిత వాగ్దానాలను నమ్మి మోసపోవద్దని సబ్బండ వర్గాలకు సమన్యాయం జరగాలంటే ముఖ్యమంత్రి కేసిఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమని వారు పేర్కొన్నారు. రాభోయే ఎన్నికల్లో నర్సంపేట నియోజకవర్గంలో మరో మారు పెద్ది సుదర్శన్‌రెడ్డిని గెలిపించి మరింత అభివృద్ధికి తోడ్పడాలని ఆయన గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు అడ్డ రాజు, ఎస్సీ సెల్ మండల నాయకులు పరికి నవీన్, పాడేటి సాగర్, బొమ్మకంటి అనిల్, బొట్ల శ్రీనివాస్, ఆయా గ్రామాల బిఆర్ఎస్ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు, ఎస్సీ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలి

**దుగ్గొండి, నవంబర్ 6, ప్రభాతవార్త**

ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలని డాక్టర్ పృద్విరాజ్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం రవాణా సౌకర్యం పారితోషకం, కేసిఆర్ కిట్, మందులు ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందిస్తుందన్నారు. అనంతరం ఆశా కార్యకర్తలతో సమావేశం జరిగింది. గ్రామీణ ప్రాంత ప్రజలకు సిబ్బంది అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందించాలన్నారు. సీజనల్ వ్యాదులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గర్బిణీస్త్రీలను నమోదు చేయాలన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు భరత్‌కుమార్, దుర్గా, హెచ్ఈవో సాంబయ్య, పిహెచ్ఎన్ మనోజా సిహెచ్‌వో సలోమి, స్టాఫ్‌నర్సులు, సబిత, మంజుల, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

# కరాటే ఛాంపియన్ షిప్‌లో మదర్స్‌ల్యాండ్ హైస్కూల్ విద్యార్థి ప్రతిభ



**నర్సంపేట, నవంబర్ 6, ప్రభాతవార్త**

ఖమ్మం జిల్లాలోని వర్తక సంఘం భవనంలో నిర్వహించిన 27వ నేషనల్ కరాటే ఛాంపిచన్ షిప్‌లో నర్సంపేట పట్టణంలోని మదర్స్ ల్యాండ్ హైస్కూల్ విద్యార్థి మొగులోజు విగ్నేశ్వరాచారి (15) బాలుల కటాస్ విభాగంలో పాల్గొని అత్యంత ప్రతిభను కనబరిచి బంగారు పథకాన్ని సాధించాడు. కరాటే మాస్టర్ షేక్ జానీని మరియు విగ్నేశ్వరాచారిని ప్రముఖ సినీనటుడు సుమన్ అభినందించి బంగారు పథకాన్ని మరియు కరాటే ట్రోపిని అందజేశారు. అనంతరం పాఠశాల చైర్మన్ పి. రమేష్ మరియు ప్రిన్సిపాల్ నవిత విగ్నేశ్వరావారిని మరియు కరాటే మాస్టర్ షేక్ జానీని అభినందించి ఇంకా భవిష్యత్తులో ఇలాంటి కరాటే ఛాంపియన్ షిప్‌లలో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి మంచి గుర్తింపు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# 20వ వార్డులో జోరుగా కొనసాగుతున్న 5వ రోజు ఇంటింటి ప్రచార కార్యక్రమం

**నర్సంపేట, నవంబర్ 6, ప్రభాతవార్త**



నర్సంపేట పట్టణంలోని 20వ వార్డులో వార్డ్ అధ్యక్షులు రావుల ఉమారాణి సతీష్ ఆధ్వర్యంలో సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి గెలుపుకై 5వ రోజున ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, నర్సంపేట అభివృద్ధిని అమలవుతున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి వివరిస్తూ ఈ నెల 30న జరగబోయే ఎన్నికలలోకారు గుర్తుకు ఓటు వేసి పెద్ది సుదర్శన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇప్పుడు అమలు అవుతున్న సంక్షేమ పథకాలతో నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా మరింత అభివృద్ధి జరగాలన్న కూడా అది కేవలం పెద్ది సుదర్శన్ రెడ్డిని గెలిపిస్తేనే సాధ్యమవుతుందని తెలిపారు. కావున వార్డు ప్రజలందరూ మరోమారు కారు గుర్తుకు ఓటు వేసి పెద్ది సుదర్శన్ రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో 20వ వార్డు క్లస్టర్ ఇన్చార్జి బండి రమేష్, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు నల్ల సుధాకర్ రెడ్డి, నల్ల మల్లారెడ్డి, పెండ్యాల రమేష్, పాలకుర్తి కృష్ణ, నరేష్, తౌటి శ్రీకాంత్, రావుల చందు, బబ్లు, టి విజయ్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# అభిజ్ఞత 2023 వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**చెన్నారావుపేట, నవంబర్ 6, ప్రభాతవార్త**

స్థానిక ముగ్దుంపురంలోని జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో టెక్నికల్ ఫెస్ట్ అభిజ్ఞత 2023 వేడుకలు ప్రారంభం కానున్నాయి. కళాశాల ఐఈఈఈ బ్రాంచి విద్యార్థుల ఆధ్వర్యంలో ఈ నెల 24, 25వ తేదిల్లో ఈ వేడుకలు జరుగనున్నాయి. ఇందుకు సంబందించిన కరపత్రాలు వాల్ పోస్టర్లను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం శంకర్‌రెడ్డి ఆవిష్కరణ అనంతరం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జానకి, వైస్ ప్రిన్సిపాల్ డా.పి. శ్రీనివాసరావు, అకాడమిక్ డీన్ హమీద్‌పాషా, కోఆర్డినేటర్ రజని కుమార్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ఆరు గ్యారంటీలపై గడపగడపకు ప్రచారం



కాటారం, నవంబర్ 6, ప్రభాతవార్త
కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల పథకాలపై కాటారం మండలకేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు గడపగడపకు ప్రచారం నిర్వహించి ప్రజలకు పథకాలపై వివరిస్తూ అవగాహన కల్పించారు. అన్ని వర్గాల ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని అన్నారు. రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మనల్ని మనం బాగు చేసుకోవాలని సూచించారు. ఆరు గ్యారంటీలపై ఉన్న పథకాలను ఇంటింటా వివరించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపిపి పంతకాని సమ్మయ్య, బండం వసంత రెడ్డి, ప్రచార కమిటీ కన్వీనర్ కుంభం రమేష్ రెడ్డి, కాటారం ఉపసర్పంచ్, ప్రచార కమిటీ కో-కన్వీనర్ నాయిని శ్రీనివాస్, శంకరాంపల్లి, కొత్తపల్లి సర్పంచ్‌లు అంగజాల అశోక్ కుమార్, అజ్మీర రఘురాం నాయక్, డిసిసి ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్న, డాక్టర్ ఎలుబాక సుజాత, మండల ప్రధాన కార్యదర్శి చీమల రాజు, పట్టణ అధ్యక్షుడు పసుల మొగిలి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, మాచర్ల రాజు, కొట్టె ప్రభాకర్, ఐలయ్య యాదవ్, ఆత్మకూరి కుమార్ యాదవ్, చిలువేరు రూపేష్, చిలువేరు మహేష్, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పది విద్యార్థులు 10జీపీఏ సాధించే విధంగా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలి

-ఏటూరునాగారం ఐటిడిఏ డిప్యూటీ డైరెక్టర్ పోచం -మేడిపల్లి ఆశ్రమ పాఠశాల ఆకస్మిక తనిఖీ



కాటారం, నవంబర్ 6, ప్రభాతవార్త
పదవ తరగతి విద్యార్థులు 10జీపీఏ సాధించే విధంగా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని ఏటూరునాగారం ఐటిడిఏ డిప్యూటీ డైరెక్టర్ పోచం ఉపాధ్యాయులకు సూచించారు. కాటారం మండలంలోని మేడిపల్లి ఆశ్రమ పాఠశాలను ఏటూరునాగారం ఐటిడిఏ డిడి పోచం సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పదవ తరగతి విద్యార్థులకు గిరిజన సంక్షేమ శాఖ రూపొందించిన 100రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా నిర్వహించే స్పెషల్ క్లాసులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు ఏమైనా ఉంటే తనకు తెలియజేయమని అడిగారు. విద్యార్థులకు మెనూ ప్రకారంగా భోజనంను అందించాలని ప్రధానోపాధ్యాయులు రవిశంకర్‌కి చెప్పారు. ఈకార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# బిజేపిలో పలువురు చేరిక..

-పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్ రెడ్డి



మల్హర్‌రావు, నవంబర్ 6, ప్రభాతవార్త
మండలంలోని అన్‌సాన్‌పల్లి, ఎడ్లపల్లి గ్రామాల నుండి సుమారు 50మంది యువకులు బిజేపి ఎమ్మెల్యే అభ్యర్థి చంద్రుపట్ల సునీల్ రెడ్డి సమక్షంలో బిజేపి పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి సునీల్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న ఎన్నికల్లో బిజేపి గెలుపే లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో మంథని అసెంబ్లీ కన్వీనర్ మల్కా మోహన్ రావు, మల్హర్‌రావు మండల బిజేపి అధ్యక్షులు ముడితనపల్లి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, నాగరాజు, కార్యదర్శి ఉట్నూరి శ్రవణ్ కుమార్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెద్దిని గెలిపించుకుంటాం అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతాం



నర్సంపేట, నవంబర్ 6,ప్రభాతవార్త
పెద్దిని గెలిపించుకుంటాం అభివృద్ధిలో భాగస్వామ్యం అవుదామని 10వ వార్డు కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ అన్నారు.సోమవారం 10వ వార్డు మెయిన్ రోడ్డులో ప్రచారం కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ నిర్వహించారు.పెద్ది సైన్యం జిల్లా ఆసుపత్రితో పాటు మెడికల్ కళాశాల మంజూరు తెచ్చినటువంటి పెద్ది సుదర్శన్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి తప్పకుండా మన గుండెలో పెట్టుకొని చూసుకుందామని పట్టణంలోని ఏ ఇంటికి వెళ్లిన ఏ గడప తొక్కిన తప్పకుండా సుదర్శన్ రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించుకొని నర్సంపేట ముఖచిత్రాన్ని మార్చేసుకుందామని చెప్పన్న ఓటర్ మహాశయులు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ముఖ్య నాయకులు ఎదురబోయిన రామస్వామి, మామిడాల భిక్షపతి, పస్తం ఎల్లస్వామి, పస్తం కృష్ణ, శెర్ల శ్రీనివాస్, దోనాల రవి, వల్లాల జనార్దన్, నాగిశెట్టి ప్రవీణ్, గ్యార శ్రీకాంత్, పస్తం హనుమంతు, పస్తం రాము, నాడం సాంబయ్య, అవుల శ్రీకాంత్, మద్దెల రాజు, శీలం శ్రీను, చల్ల నారాయణ, మానగాని సాంబయ్య, కటకం లక్ష్మినారాయణ, శ్రీరామోజు రాము, కొలువుల శ్యామ్ కడారి బాలరాజు, కొలువుల హరీష్, అడెపు రవీందర్, కడారి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేట ప్రజలు పెద్దన్నవైపే



నర్సంపేట, నవంబర్ 6, ప్రభాతవార్త
నర్సంపేట పట్టణ ప్రజలు పెద్దన్నవైపే ఉన్నారని రాబోయే ఎన్నికల్లో ఆయనను భారీ మెజార్టీతో గెలిపిస్తామని మున్సిపల్ ఛైర్మన్ గుంటి రజిని కిషన్ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, మాజీ ఎంపిపిలు నల్ల మనోహర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం 1,2వ వార్డులలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణాభివృద్ది కోసం పెద్ది సుదర్శన్‌రెడ్డి వందల కోట్ల నిధులు మంజూరి చేయించారని పట్టణం ఎంతో అభివృద్ధి చెందిందని ఇంకా కొన్ని పనులు పూర్తి కావాల్సి ఉందని మరోసారి పెద్దన్నను ఆశీర్వదిస్తే పట్టణం మరింత అభివృద్ధి చెందుతుందని ఓటర్లు కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. వీరితో పాటు నాయకులు పుల్లూరి స్వామి, బోల్ల స్వామి, వాసం సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కాటారం వార్త

## బిఆర్ఎస్‌లో చేరిన ముస్లీం యువత

-పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్



కాటారం, నవంబర్ 6, ప్రభాతవార్త
కాటారం మండలంలోని గారెపల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ముస్లీం యువకులు బిఆర్ఎస్ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్, బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్ సమక్షంలో కాటారం మండలం బిఆర్ఎస్ యూత్ నాయకులు జమీర్ ఖాన్, ముబీన్ ఆధ్వర్యంలో పార్టీలో చేరినట్లు ప్రకటించారు. పార్టీలో చేరిన ముస్లీం యువకులకు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మహమ్మద్ జమీర్ ఖాన్, మహ్మద్ ముబీన్ బేగ్, మహమ్మద్ సమీర్, షేక్ తాజొద్దీన్, షేక్ తౌసిఫ్, మహమ్మద్ సుల్తాన్, మహమ్మద్ అక్మల్, మహమ్మద్ అస్లాం, సద్దాం, చోటే మహెబూబ్, చాంద్ పాషా తదితరులు ఉన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన



మహాముత్తారం, నవంబర్ 6, ప్రభాతవార్త
మహాముత్తారం మండలం దొబ్బలపాడు మోడల్ పాఠశాల ఆర్‌బిఐ వారిచే తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో సోమవారం ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సును నిర్వహించారు. బ్యాంకు సేవలు, ఉపయోగాలు, ఇన్సూరెన్సు, సైబర్ క్రైమ్‌ల గురించి కళాజాత బృందం చేత మ్యాజిక్ చేస్తూ వివరించారు. ఈకార్యక్రమంలో టిజిబి మేనేజర్ సంతోష్, కళాజాత బృందం చిరంజీవి, సిఎఫ్ఎల్ కౌన్సిలర్‌లు బాలకృష్ణ, రాజేష్, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బిజేపిలో చేరిన రేగులగూడెం సర్పంచ్ దోమ రాహూల్ రెడ్డి

-పార్టీలోకి స్వాగతించిన ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్ రెడ్డి



కాటారం, నవంబర్ 6, ప్రభాతవార్త
కాటారం మండలంలోని రేగులగూడెం సర్పంచ్ దోమ రాహూల్ రెడ్డి బిజేపి తీర్థం పుచ్చుకున్నారు. ఈమేరకు మంథని బిజేపి ఎమ్మెల్యే అభ్యర్థి చంద్రుపట్ల సునీల్ రెడ్డి సర్పంచ్ రాహూల్ రెడ్డికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈసందర్భంగా రాహూల్ రెడ్డి మాట్లాడుతూ..సునీల్ రెడ్డి గెలుపు కోసం అహర్నిషలు కృషి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చంద్రుపట్ల రాంరెడ్డి, పర్తిరెడ్డి హన్మయ్యతో పాటు బిజేపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## మిషన్ 29వ కార్యక్రమం ద్వారా ఓటింగ్ శాతాన్ని పెంచాలి

**- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సిక్తాపట్నాయక్**



ప్రభాతవార్తప్రతినిధి– హన్మకొండ:
మిషన్ 29 కార్యక్రమం ద్వారా అర్బన్ ఏరియాలో ఓటింగ్ శాతం పెంచేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సిక్తపట్నాయక్ ఆదేశించారు. సోమవారం కలెక్టర్ తన ఛాంబర్‌లో స్విప్ కార్యక్రమం, ఎంసీఎంసీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వంద శాతం ఓటింగ్ లక్ష్యంతో అధికారులు పనిచేయాలని ఆదేశించారు. అధికారులు అందరు ప్రజలకు ఓటు చైతన్యవంతులుగా తయారు చేయాలన్నారు. ఓటర్లకు నవంబర్ 10 నుంచి 25వ తేది వరకు ఓటు గుర్తింపు స్లీప్‌లు అందజేస్తామని తెలిపారు. ఓటింగ్ రహస్యపద్ధతిలో జరుగుతుందని తెలియజేశారు. జిల్లాలో రెండు నియోజకవర్గాలో ఓటరు చైతన్య రథం ద్వారా ప్రచారాన్ని చేస్తున్నామని వంద శాతం ఓటింగ్ లక్ష్యంగా ప్రచారం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ శ్రద్ధశుక్లా, డీఆర్వో వైవి గణేష్, అడీషనల్ డీఆర్‌డీపి శ్రీనివాస్, జీఎం ఇండ్రస్టీ హరిప్రసాద్, జిల్లా సంక్షేమ అధికారి మధురిమా, డీపీఆర్‌వో లక్ష్మణ్‌కుమార్, ఫీల్డ్ పబ్లిసిటి ఆఫీస్ శ్రీధర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గాలిలో బిఆర్ఎస్ కొట్టుకపోవడం ఖాయం

**- నాయిని రాజేందర్‌రెడ్డి**



ప్రభాతవార్త– సుబేదారి:
బిఆర్ఎస్ ప్రభుత్వంపై వ్యతిరేకత పెరిగిందని రాష్ట్రంలో కాంగ్రెస్ గాలివీస్తుందని ఈ గాలిలో బిఆర్ఎస్ పార్టీ కొట్టుకుపోవడం ఖాయమని వరంగల్ పశ్చిమ నియోకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం ప్రజాదీవెన యాత్రలో భాగంగా హన్మకొండ 4వ డివిజన్‌లో యాదవనగర్ సర్కిల్ నుండి ప్రారంభమై కృష్ణకాలనీ, గౌతంనగర్, దుర్గాకాలనీ మీదుగా రెడ్డికాలనిలో ముగిసింది. ఈ సందర్భంగా నాయిని మాట్లాడుతూ ఎన్నికలకు ముందు బిఆర్ఎస్ ప్రభుత్వం అమలుకు నోచుకోని హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టింద న్నారు. అధికారంలోకి వచ్చాక వాటిని విస్మరించించిందన్నారు. ఈ తొమిదిన్నర ఏండ్లలో ఏ ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వలేదన్నారు. డివిజన్ అధ్యక్షులు బి.శ్రీధర్‌యాదవ్, మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్య, అశోక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అంబేద్కర్ రాజు, మాజీ కార్పొరేటర్ హన్మకొండ రాజేందర్, సీనియర్ నాయకులు బి.కుమార్‌యాదవ్, అనిల్, శివ, శ్రీధర్, కొంటే సుకన్య, సతీష్, నల్ల సత్యానారాయణ, తక్కలపెల్లి మనోహర్,తదితరులు పాల్గొన్నారు.

## కేయూ స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీగా ఆచార్య పి.శ్రీనివాసరావు



**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 6 ప్రభాతవార్త**
కేయూ స్పోర్ట్స్ బోర్డు నూతన కార్యదర్శిగా పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగ ఆచార్యులు ఆచార్య పి.శ్రీనివాసరావును నియమిస్తు రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీ చేశారు. ఆచార్య శ్రీనివాసరావు ప్రస్తుత క్రీడాకార్యదర్శిని ఆచార్య టి.సవితా జ్యోత్స్న నుంచి బాధ్యతలు స్వీకరిస్తారు. ఆచార్య పి.శ్రీనివాసరావు గతంలో దివ్యాంగుల సెల్ సంచాలకులుగా, అడ్మిషన్‌ల డైరెక్టర్ జాయింట్ డైరెక్టర్‌గా, యూనివర్శిటీ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్‌గా, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగ పాఠ్య ప్రణాళిక అధ్యక్షులుగా, ప్రస్తుతం పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగ అధిపతిగా ఉన్నారు. పలువురు బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆచార్య పి.శ్రీనివాసరావును అభినందించారు.

# గుడిసె వాసులకు అండగా తెలంగాణ ప్రభుత్వం

**- 50 ఏళ్లలో కాని పనులు మన ప్రభుత్వంలో అయ్యాయి - వివిధ పార్టీల నుండి భారీగా చేరికలు - దాస్యం వినయ్‌భాస్కర్**



ప్రభాతవార్తప్రతినిధి– హన్మకొండ:
అన్ని సమయాల్లో గుడిసె వాసుల సంక్షేమం, అభివృద్ధి కోసం ఎంతోగానో కృషి చేశానని ప్రభుత్వ చీఫ్‌విప్, వరంగల్ పశ్చిమ బిఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. సోమవారం హన్మకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ గుడిసె వాసుల సంఘం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చీఫ్‌విప్ హాజరై మాట్లాడుతూ గుడిసె వాసులతో అనుబంధం ఇప్పటిది కాదని గత కొన్ని ఏళ్ల నుంచి ఈ అనుబంధం ఉందన్నారు. అవసరం ఉన్నప్పుడు అండగా ఉండాలని గుడిసె వాసుల సమస్యలపై గత ప్రబుత్వాలపై పోరాటం చేశానన్నారు. ఇప్పుడు ఎప్పుడు వారికి అండగా ఉంటానన్నారు. గుడిసెవాసులకు పట్టాలు ఇచ్చిన ఘనత కేసిఆర్ ప్రభుత్వానిదన్నారు. గుడిసెలు వేసుకున్నటువంటి ప్రాంతంలో వారు ఇబ్బందులు పడకుండా రోడ్లు, లైట్లు, డ్రైనేజీ, త్రాగునీటి వసతి సౌకర్యం కల్పించాలన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి గుడిసెవాసులకు సకల సదుపాయాలు కల్పించడంలో అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా వారు కూడా స్పందించ అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారు. కార్పొరేటర్‌గా ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంతో గుడిసె వాసుల కోసం వారికి తోడుగా పోరాటం చేసిన ఘనత మా సోదరుడు ప్రణయ్‌భాస్కర్ తర్వాత నేను చేశానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో అనేక గుడిసెవాసులు ఉన్నారని, వారి పిల్లల భవిష్యత్తు కోసం వారు ఉన్నత విద్య చదవడానికి నావంతు సహాయ సహకారాలు అందించాన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కారు ఉపేందర్, గౌరవ సలహాదారు సిరబోయిన కరుణాకర్, ప్రదాన కార్యదర్శి బొట్ల కుమార స్వామి, కోశాధికారి ఎర్ర చంద్రమౌళి, ఉపాధ్యక్షులు ఏసబోయిన శ్రీనివాస్, సురేందర్, నాయకులు సమద్, వనమాల, రాజశేఖర్, బిఒఫతి హుస్సేన్, శ్రీలతతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## భాష సమాజ విలువలకు తోడ్పడుతుంది

**-కేయూ వీసీ ఆచార్య టి.రమేష్**

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 6**
**ప్రభాతవార్త :**



మాతృభాష యొక్క ప్రాధాన్యత తగ్గడం అంటే మన సమాజం యొక్క విలువ తగ్గడమేనని కేయూ వీసీ ఆచార్య టి.రమేష్ అన్నారు. సోమవారం కేయూలో తెలుగు శాఖ వారి సమన్వయంతో భారతీయ భాషా సంస్థ మైసూర్ వారి ఆధ్వర్యంలో జరిగిన తెలుగులో పరీక్ష మూల్యాంకనం ప్రశ్నాంశ రచనపై జరిగే ఆరు రోజుల శిక్షణ శిబిరానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య తాటికొండ రమేష్ శిక్షణ శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈసభకు అధ్యక్షత వహించిన ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్ తెలుగు విభాగం శాఖాధ్యక్షులు ఆచార్య బన్నా ఐలయ్య మాట్లాడుతూ ఒక భాష గొప్ప బాష అంటూ ఉండదని, అన్ని భాషలు సమానమేనన్నారు. ఐతే మాతృభాష మనిషికి సమాజానికి మధ్య ఒక చక్కని వారధి అన్నారు. యుఎన్ఓ నివేదిక ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా ఉండే ఆరువేల భాషల్లో రెండువేల భాషలు అంతరించి పోవడం విషాదకరమన్నారు. మరీ ముఖ్యంగా ప్రపంచ వ్యాప్తంగా పన్నెండుకోట్ల మంది మాట్లాడే తెలుగు అతి త్వరలో అంతరించి పోయే యాభై భాషల్లో ఒకటనే విషయం ఆందోళనకరం అన్నారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన సాహితీ శ్రేష్ట అంపశయ్య నవీన్ మాట్లాడుతూ తెలుగులో పరీక్ష మూల్యాంకనం ప్రశ్నాంశ రచనపై ఒక శాస్త్రీయమైన అధ్యయనం జరగడం మంచి విషయం అన్నారు. ఐతే మాతృభాషను మార్కెట్ పోటీ విపరీతంగా ప్రభావితం చేస్తుందని వాపోయారు. దీనికి అందరం బాధ్యులమేనన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రసంగీకులుగా విచ్చేసిన భారతీయ భాషా సంస్థ మాజీ డైరెక్టర్ ఆచార్య డీజీ రావ్ మాట్లాడుతూ భారతీయ భాషలను రక్షించడం ఎలా అనే విషయం మీద భారతీయ భాషా సంస్థ ఒక ఆలోచన చేస్తున్నదని తెలిపారు. ఐతే మాతృభాషలో ప్రావీణ్యం సాధిస్తే మిగతా అన్ని భాషల్లో పట్టు సాధించడం సులువని ఆయన అన్నారు. కార్యక్రమంలో భారతీయ భాషాసంస్థ బాధ్యులు డాక్టర్ పంకజ్ ద్వివేది కార్యక్రమ లక్ష్యాలపై ప్రసంగించారు. కార్యక్రమానికి సమన్వయ కర్తగా వ్యవహరించిన డాక్టర్ ఎం.నారాయణరెడ్డి వందనసమర్పణ చేశారు.

## కార్యకర్తల జోలికొస్తే ఖబర్ధార్ చల్లా

**-కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి**



**పరకాల, నవంబర్ 6, ప్రభాతవార్త**
కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల జోలికొస్తే ఖబర్దార్ అని చల్లా ధర్మారెడ్డిని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి హెచ్చరించారు.పరకాల మండలం పోచారం గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలపై ఈ నెల 2న బిఆర్ఎస్ గుండాలు దాడి చేసిన ఘటనపై తీవ్రంగా స్పందించారు.ఖబర్ధార్ ధర్మారెడ్డి కాంగ్రెస్ కార్యకర్తల జోలికోస్తే మిత్తితో సహా చెల్లిస్తామని హెచ్చరించారు. గాయపడిన యువ నాయకులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ధర్మారెడ్డికి సామాన్య ప్రజలు అంటే లెక్కలేదని,దళితులను కించపరిచేలా నోటికొచ్చినట్టు మాట్లాడటం,కాంగ్రెస్ కార్యకర్తలపై బిఆర్ఎస్ గుండాలను ఉసిగొల్పి పిడిదిద్దుల దాడి చేయించడం దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు. కార్యక్రమంలో వారి వెంట మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, కాంగ్రెస్ నాయకులు గన్నోజు శ్రీనివాస్, పరకాల ఎంపీపీ స్వర్ణలత, పరకాల మండల అధ్యక్షులు కటుకూరి దేవేందర్ రెడ్డి, కౌన్సిలర్ పంచగిరి జయమ్మ, మండల,గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## న్యూట్రిషన్ కిట్ల పంపిణీలో తలెత్తిన గొడవ

**పర్వతగిరి, నవంబర్ 6, ప్రభాతవార్త**
పర్వతగిరి మండల కేంద్రంలోని పీహెచ్సీలో పలు గ్రామాలకు చెందిన గర్భిణీలకు స్థానిక పిహెచ్సిలో సోమవారం న్యూట్రిషన్ కిట్లను అందించారు.అయితే అతి ముఖ్యమైన నెయ్యి బాటిల్, పల్లి చెక్కిలు లేకుండా పంపిణీ చేయడంతో గర్భిణీ స్త్రీలు,వారి కుటుంబ సభ్యులు స్థానిక డాక్టర్ ఉదయ్ రాజ్,సిబ్బంది వనజ, కల్పనతో కొద్దిసేపు వాగ్వివాదం పెట్టుకున్నారు.నెయ్యి బాటిల్, పల్లి చెక్కిలు డేట్ అయిపోయాయని అందుకే ఇవ్వలేదని సిబ్బంది తప్పుడు మాటలు చెబుతున్నారని బాధితులు అరోపించారు.కాగా ఇదే న్యూట్రిషన్ కిట్లు వేరే అతనికి ఇచ్చారని అందులో నెయ్యి బాటిల్, చెక్కిలు సరైన డేట్‌వే ఉన్నాయని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ ఎంపిటిసి



**రాయపర్తి, నవంబర్ 6, ప్రభాతవార్త**
మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ఎంపిటిసి కందికట్ల రాధమ్మ రాజయ్య సోమవారం బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి మను మాండ్ల ఝాన్సీ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి యశస్వినిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## దయన్నకు మద్దతు తెలిపిన జింకురామ్‌తండా ప్రజలు



**రాయపర్తి, నవంబర్ 6, ప్రభాతవార్త**
మండలంలోని జింకురావ్‌తండా (పిక్తతండా) గ్రామంలో సోమవారం బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేయగా స్థానిక ప్రజలు రాభోయే ఎన్నికల్లో రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని తీర్మాణించారు. అనంతరం మాలోతు సోమ్లా, మాలోతు యాకు, మాలోతు మహేందర్, మాలోతు లక్ష్మణ్, మాలోతు గోపాల్, భూక్య సోమ్లా, భూక్య గణేష్ పార్టీలో చేరగా గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ యూత్ అధ్యక్షుడు ముత్తిడి సాగర్‌రెడ్డి, కొండూరు సర్పంచ్ కొర్ర రవీందర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ సుందర్‌నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు దుమ్‌సింగ్, పార్టీ నాయకులు, దేవేందర్, ఠాకూర్, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాల్వలను మింగిన కాంగ్రెస్ నాయకులు : పెద్ది

**- గోదావరి జలాలు తీసుకొచ్చిన వ్యక్తిని ఆశీర్వదించడి**



**ఖానాపురం, నవంబర్ 6, ప్రభాతవార్త**

ఆరవై సంవత్సరాల కళ పాఖాలకు గోదావరి జలాలకు తీసుకువస్తామని ఇచ్చిన మాట నిలబెట్టుకున్న వ్యక్తిగా వచ్చి ఓటు అడుగుతున్నా ఆశీర్వదించండి అని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని రంగాపురం, కొత్తూరు, రాగంపేట, ధర్మరావుపేట, బుధరావుపేట, మంగళవారిపేట, అమ్లెట్ గ్రామాలలో సోమవారం ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రచారం మొదలైన అన్ని గ్రామాల్లో మహిళలు బతుకమ్మలతో స్వాగతం పలికారు. యువకులు బైక్ ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ పాఖాల సరస్సు క్రింద కాల్వలను కాంగ్రెస్ నాయకులు, కాసుల కోసం కక్కుర్తి పడి వాటి డిజైన్లను మార్చి డ్రైనేజీ కాల్వల్లాగా మార్చి ఈ రోజు చివరి ఆయకట్టుకు సాగు నీరందకుండా చేసిన పాపం కాంగ్రెస్ నాయకులదే అని అన్నారు. ప్రతి ఊర్లో దాదాపు కోటి రూపాయల నిధులతో సంక్షేమంతో పాటు సమూలాభివృద్ది సాధించామన్నారు. మౌళిక వసతులపై ప్రజలు వందశాతం సంతృప్తి చెందాన్నారు. అర్హులైన గిరిజనులందరి పోడు భూములకు పట్టా లైసెన్సులు అందించామన్నారు. నూతనంగా పంచాయతీలుగా రూపుద్దిద్దు కున్న తండాలు అభివృద్దిలో ఎక్కడ తీసిపోలేదన్నారు. ప్రపంచాన్నే అతలాకుతలం చేసిన కరోనా నుండి శక్తి మేరకు కాపాడుకున్న అధికారం కోసం కాచుకున్న ప్రతి పక్ష రాబందుల నుండి మళ్లి రక్షించుకుంటానన్నారు. నాకు సంపాదన లేదు, సొంత భూమి లేదు. మీ అందరి ఆదరాభిమానాలే నా ఆస్తిపాస్తులన్నారు. దొంగలు దొంగలు కలిసి ఊర్లు పంచుకున్నారు అంటే విన్నాం కానీ ఇప్పుడు కళ్లారా చూస్తున్నామన్నారు. వారిద్దరు ఓట్లు కోసం చెరో దిక్కు నాకు మాత్రం మీరే దిక్కన్నారు. మొత్తం ఏడు మండలాలు రెండు లక్షల ముప్పై వేలకు పైగా ఓటర్లు ఈ నెల ముప్పైన నియోజకవర్గ ప్రజలంతా కలిసి కారు గుర్తుపై గుద్దుడు గుద్దితే, డిసెంబర్ మూడున ప్రతిపక్షాలు పత్తా లేకుండా పోవాలన్నారు. మరోసారి కేసిఆర్ ఆశీస్సులతో మీ ముందుకు వస్తున్నానని కచ్చితంగా ఏకపక్షంగా మద్దతిచ్చి ఆశీర్వదించాలని, చరిత్రలో నిలిచిపోయే విధంగా ఈ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ది దిశగా పరుగులు పెట్టించే బాధ్యత నాదన్నారు. ఈ కార్యక్రమంలో రాణా ప్రతాప్‌రెడ్డి, ఒడిసీఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్, ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ బత్తిని శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకటరామ్‌నర్సయ్య, అన్ని గ్రామ పంచాయతీల సర్పంచ్‌లతో పాటు ఖానాపురం ఉపసర్పంచ్ మేడిద కుమార్, తుంగబందం రైతు కన్వీనర్ వేజెల్ల కిషన్‌రావు, ఒడ్డె వెంకటేష్, వడ్డె రాజశేఖర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.




## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఏసిపి



**నల్లబెల్లి, నవంబర్ 6, ప్రభాతవార్త**

మధ్యాహ్న భోజన నాణ్యతను తెలుసుకున్న పోలీసు అధికారులు

మండలంలోని నల్లబెల్లి, కొండాయిల్‌పల్లి, లెంకాలపల్లి, నందిగామ, రేలకుంట, ముచ్చింపుల రంగాపూర్, శనిగరం, బోల్లోనిపల్లి గ్రామాలలోని పోలింగ్ స్టేషన్లను నర్సంపేట ఏసిపి తిరుమల్ సోమవారం సందర్శించారు. అనంతరం పోలింగ్ కేంద్రాలను క్షున్నంగా పరిశీలించడంతో పాటు వసతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బోల్లోనిపల్లి మండల ప్రజాపరిషత్ పాఠశాలలోని విద్యార్థులతో కాసేపు ముచ్చటించి మధ్యాహ్నభోజనానికి సంబంధించిన నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి భావిభారత పౌరులని ఆటపాటల్లో రాణించడంతో పాటు పౌష్టికాహారాన్ని భుజించి కష్టపడి ఇష్టంగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. అనంతరం మండల సరిహద్దులో గల బోల్లోనిపల్లి గ్రామంలోని ఎస్ఎస్‌టి చెక్‌పోస్టును సందర్శించి ఇన్‌చార్జి అధికారి ఇరిగేషన్ ఏఇ స్వాతికి ఆయన పలు సూచనలు చేశారు. తనిఖీలు పారదర్శకంగా జరగడంతో పాటు ఎన్నికలను ప్రశాంతంగా జరిగే విధంగా ప్రజలు సహకరించే విధంగా చూడాలని ఆయన పేర్కొన్నారు. వీరి వెంట స్థానిక ఎస్ఐ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో అన్నదాతలకు మళ్లీ కష్టాలు

**- నేలపై పడిన వరిపంట**

**- రాలిన వరిధాన్యం**



**నల్లబెల్లి, నవంబర్ 6, ప్రభాతవార్త**

ఆరు కాలం కష్టపడి పంట పండించి అందరికి అన్నం పెట్టే అన్నదాతకు మరోమారు అకాల వర్షాలతో మళ్లీ కష్టం మొదలైందని చెప్పేందుకు నిదర్శనం సోమవారం మండలంలోని పలు గ్రామాలలో 20 నిమిషాలుగా కురిసిన అకాల వర్షాలే అని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని లెంకాలపల్లి శివారుతోపాటు పలు గ్రామాలలో సోమవారం కురిసిన అకాల వర్షాలతో ఇంకో నెల రోజుల్లో చేతికి అందవచ్చే పంట పొలంలో పడిపోయి పూర్తిగా నీట మునిగేంత పని అవ్వడంతో పాటు ధాన్యం రాలిందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేశారు. మరో పక్క వ్యవసాయ సాగుకు నీళ్లందక పంటలు ఎండిపోతుంటే మరోపక్క అకాల వర్షాలతో పండిన వరిపంట వర్షార్పణం కావడం బాధాకరమని అన్నదాతలు పేర్కొన్నారు. మండలంలోని పలు గ్రామాలలో సుమారు 20 నిమిషాల పాటు వర్షం కురియడంతో కొన్ని చోట్ల వరిపంట పడిపోవడంతో పాటు పత్తి చేల్లలోని పూత రాలిపోయిందని పలువురు అన్నదాతలు పేర్కొన్నారు. ఏదేమైనా అకాల వర్షాలతో అందరికి అన్నంపెట్టే అన్నదాతకు ఇలాంటి కష్టాలు రావడం బాధాకరమని ఇప్పటికైనా ప్రకృతి అన్నదాతపై కన్నెర్ర చేయకుండా రైతులను కాపాడాలని పలువురు పేర్కొన్నారు.

## అభివృద్ధి పథకాలే పార్టీకి అండగా నిలుస్తాయి



**చెన్నారావుపేట, నవంబర్ 6, ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి కేసిఆర్ అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలే ఎన్నికల్లో పార్టీకి అండగా నిలుస్తాయని బిఆర్ఎస్ మండల యూత్ ఇంచార్జి కంది కృష్ణచైతన్యరెడ్డి అన్నారు. చెన్నారావుపేట గ్రామ శివారు రాజీవ్‌నగర్ కాలనీలో సోమవారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. ముందుగా స్థానిక హనుమాన్‌గుడి వద్ద పూజలు చేసి ప్రచారాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎమ్మెల్యేగా గెలిచిన పెద్ది అవినీతి అక్రమాలకు తావు లేకుండా అభివృద్ధిపైన్నే దృష్టి పెట్టాడన్నారు. అలాంటి అభివృద్ధి ప్రధాతకు ప్రజలు ఎన్నికల్లో అండగా నిలువాలన్నారు. మరోసారి అవకాశం కల్పిస్తే నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటి డైరెక్టర్ జంగిలి రాజు, వార్డు సభ్యులు జంగిలి సదయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు నర్మెట్ట సాంబయ్య, సదు నర్సింగరావు, జంగిలి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రాభోయేది ఇందిరమ్మ రాజ్యమే

**-మాజీ ఎమ్మెల్యే దొంతి**



**నల్లబెల్లి, నవంబర్ 6, ప్రభాతవార్త**

మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మోసం చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని రాభోయే ఎన్నికల్లో ప్రజలు ఇంటికి సాగనంపి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రాష్ట్రంలో అధికారంలోకి తీసుకొస్తారని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే ఏఐసిసి సభ్యుడు దొంతి మాధవరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని వేదనగర్ గ్రామానికి చెందిన సుమారు బిఆర్ఎస్ పార్టీకి చెందిన 10 కుటుంబాలు క్లస్టర్ ఇంచార్జి జిల్లా మునేందర్ ఆధ్వర్యంలో దొంతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి దొంతి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దొంతి మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో నీళ్లు, నియామకాలు, నిధులు, లేకపోవడంతో పాటు ముఖ్యమంత్రి కేసిఆర్ తన కుటుంబం బాగు కోసం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశాడని ఆయన దుయ్యబట్టారు. ఇది గమనించిన ప్రజలు వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు తెలంగాణ రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని గమనించి పార్టీలో చేరుతున్నారని నర్సంపేట నియోజకవర్గంలో అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం తన బాధ్యతని ఆయన పేర్కొన్నారు. వీరి వెంట బీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి నల్లగొండ సుధాకర్, తోట జైపాల్, ఎరుకల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## కూరగాయల మార్కెట్ సందర్శన



**నర్సంపేట, నవంబర్ 6, ప్రభాతవార్త**

బాలాజీ విద్యా సంస్థలలో భాగమైన బిట్స్ స్కూల్, అక్షర స్కూల్ ప్రి ప్రైమరీ విద్యార్థులు సోమవారం ఫీల్డ్ ట్రిప్‌లో భాగంగా అంగడి సెంటర్‌లో గల కూరగాయల మార్కెట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా మార్కెట్‌లో విక్రయిస్తున్న పలు రకాల కూరగాయలను చూస్తు వాటి వల్ల కలిగే ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు తమ జీవన విధాన భోజనంలో తప్పని సరిగా కూరగాయలు ఉపయోగించుకోవాలన్నారు. ప్రతి రోజు కూరగాయలు తినడం ఎంతో ప్రయోజకరమన్నారు. దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడానికి కూరగాయలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. కూరగాయలలో ఫైబర్ అధికంగా, కేలరీలు చాలా తక్కువగా ఉంటాయన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల కూరగాయలను క్షుణ్ణంగా పరిశీలించి వాటి గురించి తెలుసుకోవడంతో పాటు మార్కెట్‌లో కూరగాయలు విక్రయిస్తున్న తీరు, మరియు ప్రతి ఒక్క కూరగాయల యొక్క ప్రాముఖ్యతను గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్తకు సైనకుడిలా కృషి చేయాలి

**దుగ్గొండి, నవంబర్ 6, ప్రభాతవార్త**

ప్రతి కార్యకర్త నిరంతరం సైనికుడిలా కృషి చేయాలని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని తొగర్రాయి గ్రామంలో వివిధ పార్టీల నుండి పెద్ది సమక్షంలో పలువురు చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు మంచి గుర్తింపు ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. నియోజకవర్గ ప్రజలు పెద్ది సుదర్శన్‌రెడ్డికి మరోసారి ఆదరించి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తిరుపతిరెడ్డి, ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వర్‌రావు, నాయకులు కంచరకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, ముదురకోల కృష్ణ, తుమ్మలపల్లి మహేందర్, తడుక కొమురయ్య, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## మరో రెండు నామినేషన్లు దాఖలు



**నర్సంపేట, నవంబర్ 6, ప్రభాతవార్త**

శాసన సభ ఎన్నికల్లో భాగంగా నర్సంపేటలో అసెంబ్లీ స్థానానికి ఇప్పటికే ఐదు నామినేషన్లు దాఖలు కాగా సోమవారం మరో రెండు నామినేషన్లు దాఖలు అయ్యాయి. ఇండిపెండెంట్ అభ్యర్థిగా బానోతు ప్రేమ్ నాయక్, మొగిలి ప్రతాప్‌రెడ్డిలు తమ నామినేషన్లను ఎన్నికల అధికారి కృష్ణవేణికి అందజేశారు.

# ములుగు వార్త

## సీతక్క వల్లే ములుగు జిల్లా అభివృద్ధి

### కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అయ్యోరి యాణయ్య



మంగపేట నవంబర్06, ప్రభాతవార్త

ములుగు ఎమ్మెల్యే సీతక్కను విమర్శించడం సిగ్గు చేటని, బీఆర్ఎస్ నాయకులు పస లేని ఆరోపనలు చేయడం మానుకోవాలని, ములుగు జిల్లా అభివృద్ధి సీతక్కవల్లే సాధ్యమై ందని ములుగు జిల్లా ప్రజలను ఎవరిని అడిగినా చెప్తారని ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య అన్నారు. సోమవారం మంగపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం మండల పార్టీ అధ్యక్షులు మైలా జయరాంరెడ్డి ఆధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈసమావేశానికి యానయ్య ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. కొందరు బీఆర్ఎస్ నాయకులు అదే విధంగా మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ స్థాయిని మరచి ఆయన ప్రచారం కోసం ఎమ్మెల్యే సీతక్కపై ఆరోపనలు చేస్తున్నారని వారి అవివేకానికి నిదర్శనమన్నారు. ఈవిషయం మండల నాయకులకు కనిపించక పోవడం దురదృష్టకరమన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెపాల్పలని ఆయన పిలుపు నిచ్చారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల సమన్వయ కర్త ఆక రాధాక్రిష్ణ, ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, జిల్లా ప్రచార కమిటీ చైర్మెన్ పూజారి సురేందర్‌బాబు, జిల్లా సెక్రేటరి తూడి భగవాన్‌రెడ్డి, మండల వర్కింగ్ కమిటీ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, ముత్తినేని ఆదినారాయణ, టీవీ హిదయతుల్లా, మాజీ ఎంపీటీసీ సభ్యులు మండవ రామక్రిష్ణ, తాలూకా సంపత్ తదితరులు పాల్గోన్నారు.

## కొర్నెబెల్లి వీరేశం దశ దిన కర్మకు హాజరైన బీఆర్ఎస్ పార్టీ నాయకులు



తాడ్వాయి, ప్రభాతవార్త: తుడుందెబ్బ నాయకుడు కోర్నబెల్లి వీరేశం ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించగా వారి దశ దిన కర్మకు బీఆర్ఎస్ పార్టీ మండల కమిటీ నాయకులు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కోర్నబెల్లి వీరేశం కుటుంబాన్ని పరామర్శించారు. ఏటూరునాగారం ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య, జల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ ద్యాగల సలేందర్, తాడ్వాయి ఉపసర్పంచ్ ఆలేటి ఇంద్రసేనా రెడ్డి, వల్లెపు సారయ్యలు పాల్గొన్నారు.

## బడే నాగజ్యోతి గెలుపును కాంక్షిస్తూ పూజలు

తాడ్వాయి ప్రభాతవార్త: తాడ్వాయి మండలం కాటాపూర్ గ్రామంలో శివ భక్తులతో కాటాపూర్ బోడ్రాయి వద్ద బడే నాగజ్యోతి గెలుపుకోసం పూజ చేశారు. కాటాపూర్ సర్పంచ్ పుల్లూరి గౌరమ్మ, పెరక సంఘం జిల్లా అధ్యక్షులు బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు దిడ్డి మోహన్‌రావు మాజీ మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ హుస్సేన్ వహీద్ పాల్గొన్నారు.

## ఓటు వినియోగంపై అవగాహన కార్యక్రమం



కన్నాయిగూడెం ప్రభాతవార్త: ములుగుజిల్లా కలెక్టర్. డిపిఆర్ఓ ఆదేశాల మేరకు కన్నాయిగూడెం మండలం సోమవారం చింతగూడెం, బుట్టాయి గూడెం మండలం కేంద్రంలోని గ్రామపంచాయితీ ఆవరణలో తెలంగాణ సాంస్కృతిక సారధి రాగుల శంకర్ బృందం చేత ఓటు సద్వినియోగంపై ఆలపాటలతో అవగాహన కార్యక్రమం చేపట్టారుఈ కార్యక్రమంలో కళాకారులు గోల్కొండ బుచ్చన్న, ఈర్ల సాగర్, ఎండి రహీమొద్దీన్, కనకం రాజేందర్, రేలా విజయ్, అమ్మపాట తిరుపతి, రేలా కుమార్, రామంచ సురేష్, ఉంబ్రతి భాస్కర్, గోల్కొండ నరేష్, కామెర దీపక్‌చ మొగిలిచర్ల రాము, శోభ, శ్రీలతలు పాల్గొన్నారు.

# అభివృద్ధి ప్రధాత కేసిఆర్ మళ్లీ సీఎం కావాలి

**నల్లగుంటలో బిఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం**

**బిజెపి, కాంగ్రెస్ పార్టీల నుండి బిఆర్ఎస్‌లో చేరిక**

**బడే నాగజ్యోతి గెలుపుకు ప్రతి ఒక్కరు కృషిచేయాలి**

**ములుగు నియోజకవర్గ ఇంచార్జీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి**



వెంకటాపూర్, నవంబర్ 6, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చేసిన కేసిఆర్‌ను మళ్లీ మూడవసారి ముఖ్యమంత్రిని చేయాలని బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇంచార్జీ, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. వెంకటాపూర్ మండలంలోని నల్లగుంట గ్రామంలో సర్పంచ్ మండల సుచరిత శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నూతన కార్యాలయం ప్రారంభోత్సవం గ్రామ కమిటీ అధ్యక్షులు సాద రమేష్ అధ్యక్షతన సోమవారం జరిగింది. మూడు మండలాల ఇంచార్జ్ సాంబారి సమ్మారావు, పార్టీ మండల అధ్యక్షుడు లింగాల రమణా రెడ్డి, జడ్పీటీసీ గై రుద్రమ దేవి అశోక్, ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య, బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు దాసరి రమేష్. క్లస్టర్ ఇంచార్జీలు మాడ్గుల రమేష్, సాద యాదగిరి, మండల మాజీ అధ్యక్షులు పోరిక హర్జీ నాయక్, కూరేళ్ల రామాచారి లు హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్‌లోకి మాజీ ఎంపీటీసీ చెర్లపల్లి సతీష్ గౌడ్, పరశ సంపత్ ముదిరాజు, గంప ప్రణయ్, నూనావత్ శ్రీను, రెడ్డి రాంకిశోర్, కల్నినేని కార్తీక్, ఒద్దుల కార్తీక్, లక్కి సతీష్, ఒద్ది శ్రీరాం, నూనావత్ రాకేశ్, మీనుగు రంజిత్, గుంటి రాకేశ్, బొల్లం శ్రీకాంత్ ఎమ్డీ. రఫిక్, ఒద్ది సాయి చరణ్, దయ్యపు రాకేశ్, సాద రాకేశ్, మీణుగు ప్రశాంత్, రెడ్డి అనిత, విజయగిరి చరణ్, కందుల తిరుపతి, లక్కి కళ్యాణ్, పోరిక వాసు, ఆలేటి సతీష్ లతో పాటు పలువురు పార్టీలో చేరారు. ఉపసర్పంచ్ భూక్య శంకర్, మాజీ ఎంపీటీసీ జనగాం రవి, ఆత్మ డైరెక్టర్ మందల మధూకర్ రెడ్డి, సీనియర్ నాయకులు మందల రణధీర్ రెడ్డి, పులి మధుసూదన్ రెడ్డి, దాసరి వేణుకుమార్, పిన్‌రెడ్డి భూమి రెడ్డి, పిన్‌రెడ్డి సంజీవ రెడ్డి, పిన్‌రెడ్డి రమణారెడ్డి, పెంచాల దీపక్, నేత రాజశేఖర్, నారమల్ల కిరణ్, పొనగంటి మహేష్, గాద మల్లయ్య, పేర్ల శ్రీను, బొల్లం రాజు, కామ సదానందం, మందల క్రిష్ణారెడ్డి, మేరుగు మల్లయ్య, బండి నర్సయ్య, పోరిక పాపనాయక్, బుర్ర సదానందం, అశోక్, సురేష్, హట్కర్ రవి, సీతారాం నాయక్, బెల్లంకొండ శ్రీను, లక్కి శ్రీశైలం, లక్కి నరేందర్, లకి ్క ఐలయ్య, బెల్లంకొండ నర్సయ్య, గంప కొమురయ్య, గంప మధూకర్, గంప కుమార్, గంప నర్సయ్య, లక్కి సమ్మయ్య, ఇటికాల భద్రయ్య, మందల ప్రభాకర్ రెడ్డి, మందల సుధీర్ రెడ్డి, రెడ్డి నర్సయ్య, బండి శ్రీకాంత్, ఇటికాల రవి, ఇనిగాల నర్సయ్య, ఒంటేరు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలను గడప గడపకు ప్రచారం



ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త: మండలంలోని ఏటూరునాగారం గ్రామంలో గల మానసపెల్లి 12వ వార్డ్‌లో ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే సీతక్క ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సూచన రవళి రెడ్డి సూచనలు మేరకు నియోజకవర్గ కోఆర్డినేటర్ ఇర్సవడ్ల వెంకన్న జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ ఆయూబ్ ఖాన్, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు, టౌన్ అధ్యక్షులు ఎండీ సులేమాన్ మానసపెల్లి కార్యకర్తల ఆధ్వర్యంలో తుక్కుగూడలో జరిగిన భారీ బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకెళ్తు మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు వివరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిటమట రఘు, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల చిన్న ఎల్లయ్య, టౌన్ అధ్యక్షులు ఎండి సులేమాన్, 12వ వార్డు నెంబర్ పడిదల హనుమంతు, మాజీ వార్డ్ మెంబర్ పాగా నాగరాజు, నాయకులు ఎర్రమనేని రమణ, నగరకంటి ముతేష్, పడిదాల రమష్, వెలుగు శ్రీకాంత్, కోపల సందీప్, పోలబోయిన గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## బడే నాగజ్యోతిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి



తాడ్వాయి ప్రభాతవార్త: తాడ్వాయి మండలం కాటాపూర్‌లో సోమవారం జరిగిన 9 గ్రామాల బూత్ స్థాయి మీటింగ్‌లో ముఖ్యఅతిధిగా నాలుగు మండలాల ఎన్నికల ఇంచార్జ్ మెట్టు శ్రీనివాస్ చైర్మన్ ములుగు గడ్డపై మన ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన అన్నారు. ముఖ్యంగా 100 ఓట్ల ఇన్చార్జి వాళ్ళ పనితీరు ఎన్నికలకు పని చాలా కీలకం అని అన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతోనే రాష్ట్రం సుభిక్షంగా ఉందని, మళ్లీ గెలిపించుకుంటేనే మరింత అభివృద్ధి జరుగుతుందని ఆయన అన్నారు. గ్రామంలో అందరూ కలిసి కట్టుగా పనిచేసి కాంగ్రెస్ అభ్యర్థిని ఓడగొట్టి ములుగు గడ్డపై గులాబీ జెండా ఎగరవేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య, మేడారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కోర్నబెల్లి శివయ్య, తాడ్వాయి మండల అధ్యక్షుడు దండగుల మల్లయ్య, ఎంపీపీ గొంది వాణిశ్రీ, పెరక సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు, మాజీ అధ్యక్షుడు దిడ్డి మోహన్ రావు, మాజీ ఎంపీటీసీ, కాటాపూర్ క్లస్టర్ ఇంచార్జ్ ముంద్రాతి రాజమౌళి, మాజీ జెడ్పిటిసి రామసహాయం శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి చేయూతనందించిన మిత్ర బృంధం



ఏటూర్‌నాగారం, నవంబర్ 6, ప్రభాతవార్త: స్థానిక జెడ్పిఎస్ఎస్ పాఠశాలలో 1985-86 విద్యా సంవత్సరం విద్య నభ్యశించిన పూర్వ విద్యార్థులు తోటి మిత్రుడు కొర్నిబెల్లి వీరేశం ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా దశ దిన కర్మ రోజు సోమవారం తాడ్వాయి మండలం , కామారం గ్రామంలో మృతుడు వీరేశం కుటుంబాన్ని తోటి మిత్ర బృంధం పరామర్శించి వారు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా మిత్రుడి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్ధించారు. ఈ సందర్భంగా వీరేశం కుటుంబానికి రూ. 20,500 ఆర్ధిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో అజ్మత్‌ఖాన్, ఆదినారాయణ, మల్లారెడ్డి, దొంతి సత్యం, కాకా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంచుకోవాలి



ములుగు, నవంబర్ 6, ప్రభాతవార్త : విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకోవాలని సమగ్ర శిక్షా క్వాలిటీ కో ఆర్డినేటర్ బద్ధం సుదర్శన్ రెడ్డి అన్నారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో బండారుపల్లి మాడల్ స్కూల్ లో జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్ అధ్యక్షతన జిల్లా స్థాయి సైన్స్ డ్రామా ఫెస్టివల్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని విద్యార్థులు సైన్స్ పట్ల అభిరుచి పెంపొందిచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. జిల్లా స్థాయి సైన్స్ డ్రామా ఫెస్టివల్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బిట్స్ హైస్కూలు ములుగు ప్రథమ స్థానంలో నిలవడం జరిగందని తెలిపారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా సమగ్ర శిక్ష కో ఆర్డినేటర్ లు రాజు, సాంబయ్యలు వ్యవహరించగా, పాఠశాల ఇంచార్జీ గుండు రవి ప్రసాద్, డిసిఈబి అసిస్టెంట్ సెక్రటరీ యాసం విక్రం రాజ్ పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు లక్ష్య కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని

ములుగు, నవంబర్ 6, ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదివే విద్యార్థుల యొక్క వార్షిక పరీక్షల ఫలితాల్లో గుణాత్మకమైన ప్రగతి సాధించడానికి రాష్ట్ర విద్యాశాఖ, రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ మండలి సంయుక్తంగా లక్ష్య అనే కార్యక్రమం రూపొందించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని తెలిపారు. లక్ష మార్గ దర్శకాలను విధిగా పాటించాలని సూచించారు. దత్తత తీసుకోవాలని అన్నారు. తరగతి నిర్వహణ సమయంలో ఎవరైనా ఉపాధ్యాయులు గైర్హాజరు అయితే వారి పీరియడ్ మరొకరికి కేటాయించాలని రోజు వారీ పరీక్షల ఫలితాలు రికార్డు చేయాలని డీఈఓ తెలిపారు.

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

## ఎమ్మెల్యే పోదెం వీరయ్య
## రాబోయేది మన ప్రభుత్వమే
## గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకువెళ్ళండి
## హామీల పేరుతో బిఆర్ఎస్ మభ్యపెడుతుంది
## కష్టపడి పనిచేస్తే విజయం మనదే



వెంకటాపురం(నూగూరు)ప్రభాతవార్త: మండల కేంద్రంలో స్ధానిక సొసైటీ కళ్యాణమండపంలో అవరణలో కాంగ్రెస్ ముఖ్యకార్యకర్తల సమావేశం సోమవారం నాడు నిర్వహించారు ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎమ్మెల్యే సోదెం వీరయ్యా హాజరైయ్యారు ఈసందర్భంగా అయన మాట్లాడుతూ రాబోయేది మనప్రభుత్వంమే అని ఈబిఆర్ఎస్ ప్రభుత్వంలో మనకి ఒరిగింది ఏంలేదని ప్రజలకి ఇచ్చిన హామీలను గాలికి వదిలి పధకాల పేరుతో మభ్యపెట్టాలని చూస్తుంది అని బిఈర్ఎస్ హామీలను నమ్మె పరిస్దితిలో ప్రజలు లేరనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు ఇప్పుడు ఉన్న బిఆర్ఎస్ నాయకులు కూడా డబ్బులకి అమ్ముడుపోయేవారు తప్పా దర్మాన్ని కాపాడేవారు లేరనే విషయం అందరికి తెలుసు అని నేను కాంగ్రెస్‌ని నమ్ముకోని ఎన్ని ప్రలోభాలు పెట్టిన నమ్మిన సిద్దాంతం కోసం పనిచేసిన విషయం నియోజకవర్గ ప్రజలందరికి తెలుసు అని కాంగ్రెస్ ఇప్పటి వరకు చెప్పింది చేసి చూపిన విషయం తెలిసిందే ఇప్పుడు ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలను ప్రజల్లోకి తీసుకువెళ్ళె భాద్యత ప్రతిఒక్కరు తీసుకోవాలని ఇప్పుడు తెలంగాణ ఉన్న పరిస్దితుల్లో రాష్ట్రానికి కాంగ్రెస్ ఎంతో అవసరం అనే విషయం అందరికి అర్దం అయ్యేవిధంగా వివరించే భాద్యత ప్రతికార్యకర్త మీద ఉందన్నారు రాబోయే ఎన్నికల్లో కూడా విజయం సాధించేందుకు ఇప్పటి నుండే పని చేయాలన్నారు రాబోయే రోజుల్లో జిల్లా నాయకులతో ఇక్కడ పెద్ద సభ ఏర్పాటు చేసు కుందాం అని కోత్తగా వచ్చిన బాలసాని లక్ష్మీనారయణ, పోంగులేటి శ్రీనివాసరెడ్డి, బట్టి విక్ర మార్కలతో సభకూడా జరుపు కుందాం అన్నారు అందరూ కలిసి కట్టుగా పనిచేసి కాంగ్రెస్‌ని అధికారంలోకి తీసుకు రావాలని అందరికి అందు బాటులో ఉండి అండగా ఉంటా అన్నారు. అనంతరం నూతనంగా పార్టీలో చేరిన వారికి కండూవాలు కప్పి పార్టీలోకి అహ్వానించారు అనంతరం పార్టీ ఎన్నికల కార్యలయాన్ని ప్రారంభించారు ఈకార్య క్రమంలో పిసిసి సభ్యులు నల్లాపు దుర్గాప్రసాద్, మండల అద్యక్షుడు సయ్యద్ హుస్సేన్,సొసైటీ అద్యక్షుడు చిడెం మెహన్‌రావు,జెడ్‌పిటీసి పాయం రమణ,ఎంపిటీసిలు కోండపర్తి సీతాదేవి,గార్లపాటి రవి, జానకమ్మ, నాయకులు చిడెం సాంబ శివరావు, మన్యం సునీల్,బాలసాని వేణుగోపాల్, బాలసాని శ్రీనివాస్, సర్పంచ్‌లు సత్యవతి, కృష్ణర్జున్‌రావు,సమ్మక్క,తదితరులు పాల్గోన్నారు.

# మూడవసారి ముఖ్యమంత్రిగా కేసిఆర్

## - సంక్షేమ పథకాలకు బ్రహ్మరథం పడుతున్న ప్రజలు
## - మానుకోటలో కూడా గులాబిజెండానే ఎగురుతుంది
## - భారాస నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శంకర్‌నాయక్



మహబూబాబాద్ రూరల్, నవంబర్6, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రజలను కంటికిరెప్పలా కాపాడు కుంటున్న సిఎం కేసిఆర్ మూడవసారి అధికారం చేపట్టడం ఖాయమని మహబూబాబాద్ బిఆర్ఎస్ అభ్యర్థి బానోత్ శంకర్‌నాయక్ ధీమా వ్యక్తం చేశారు. సోమవారం మండలంలోని బలరాం తండా, అమనగల్, గుండాలగడ్డతండా, ఇస్లావత్ తండా, సింగారం, అయోధ్య, మదుపుగల్ గ్రామాలలో విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తున్న సమయంలో ప్రజల నుండి అనూహ్య స్పందన వస్తుందన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత బిఆర్ఎస్ పార్టీకే దక్కింద న్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలుకాని షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి, రైతుబంధు, రైతుభీమా, గృహలక్ష్మి, దళితబంధు తదితర అనేక పథకాలను ప్రవేశపెట్టి విజయ వంతంగా అమలు చేసిన బిఆర్ఎస్ పార్టీకే ప్రజలు పట్టం కడుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. మాయమాటలతో కాంగ్రెస్, బిజెపి పార్టీల నాయ కులు చేస్తున్న దుష్ప్రచారాన్ని ఎప్పటి కప్పుడు తిప్పికోట్టాలని పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. 70ఏళ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఒరుగబెట్టిందేమి లేదన్నారు. బిజెపి కూడా రాష్ట్రంలో చేసింది శూన్యం అన్నారు. అనునిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల సంక్షేమాన్ని కాంక్షిస్తూ పనిచేసి సిఎం కేసిఆర్‌ను, నియోజకవర్గంలో శంకర్‌నాయక్‌ను మూడవసారి అధికమెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన ప్రజలను అభ్యర్ధించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి, బిఆర్ఎస్‌ల నుండి కాంగ్రెస్ లోకి పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన సీతక్క

ములుగు, నవంబర్ 6, ప్రభాతవార్త :



మండలంలోని కాశిందేవిపేటలో బిజెపి, బిఆర్ఎస్ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి ఎమ్మెల్యే సీతక్క ఆధ్వర్యంలో సోమవారం పలువురు చేరారు. పార్టీలోకి చేరేందుకు వచ్చిన మాజీ సర్పంచ్ బానోతు శారద జగ్గు, వార్డు సభ్యులు వాంకుడోతు వీరమ్మరవి, మద్రి ఐలయ్య, దుగ్యాల ప్రవీణ్, మేడుదుల కిరణ్, బాదావత్ బద్రు, పోరిక రాజేందర్, కట్ల దేవేందర్, కొత్తపల్లి రజిత రఘు, ఉప్పుల రవి, లక్ష్మణ్, ఓదెలు, రాజు, దేవేందర్, సుబ్బయ్యా, కొంరయ్యా, ఎండీ. మధార్‌లకు సీతక్క కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదేండ్ల కేసిఆర్ పాలనలో కోట్లాది రూపాయలు దోచుకున్నారని, ఎన్ని కుట్రలు చేసిన గెలిచేది కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. ములుగులో నాపై ప్రజలకు ఎంతో అభిమానం ఉందని, తాను భారీ మెజార్టీతో గెలుస్తానని ఆమె తెలిపారు. వచ్చే ఎన్నికలో కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, ఆ వెంటనే ఆరు గ్యారంటీ స్కీములు అమలు చేస్తామని ఆమె పేర్కొన్నారు.

## గణితంలో మాస్టర్స్‌కు
# ఉచిత శిక్షణ

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 6 ప్రభాతవార్త :



గణితంలో మాస్టర్స్‌కు ఉచిత శిక్షణ దేశంలోని ప్రతిష్టాత్మకమైన విద్యాసంస్థలలో మాస్టర్స్ చదవడం కోసం ప్రిపేర్ అయ్యే విద్యార్థులకు గణితంలో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల గణిత విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నాగయ్య తెలిపారు. జాతీయ స్థాయిలో ఫిబ్రవరిలో నిర్వహించబడి ఐఐటీ జామ్, సెంట్రల్ యూనివర్శిటీ ప్రవేశ పరీక్ష కొరకు ఆన్‌లైన్ ద్వారా గణిత అభ్యర్థులకు రోజు సాయంత్రం 7నుంచి 9గంటల వరకు క్లాసెస్ నిర్వహిస్తూ మోడల్ టెస్ట్ సీరిస్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కరోనా నుంచి ప్రతీ సంవత్సరం గణిత అభ్యర్థుల కోసం ఉచిత కోచింగ్ నిర్వహిస్తున్నామని అనేకమంది విద్యార్తులు ఐఐటీ, ఎన్ఐటీ సెంట్రల్ యూనివర్శిటీలలో పీజీ చేస్తున్నారని అన్నారు. ఈ అవకాశాన్ని తెలుగు రాష్ట్రాలలో గణిత అభ్యర్థులు ఉపయోగించుకోవాలని వివరాలకు 9701275354 నంబర్‌ను సంప్రదించాలని డాక్టర్ నాగయ్య కోరారు.

# త్రిముఖ పోరు

## -మూడో సారి కోసం ఒక్కరూ!
## -గెలుపు కోసం ఇద్దరూ !
## -ఊపందుకున్న రాజకీయ పార్టీల ప్రచారం
## -పరకాల ప్రజలు ఏ పార్టీకి పట్టం కడతారో అర్థంకాని పరిస్థితి

(పరకాల- ప్రభాతవార్త)

పరకాల నియోజకవర్గంలో టిఆర్ఎస్,కాంగ్రెస్,బిజెపిల మధ్య ప్రచారాల్లో నువ్వా,నేనా అన్నట్లుగా సాగుతుంది.3 పార్టీల్లో జనసందోహం అధికంగానే కనిపిస్తుంది.ఏ పార్టీ గెలుపు గుర్రాన్ని అధిరోహిస్తుందో అర్థంగాని పరిస్థితి.గత ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిచిన చల్లా ధర్మారెడ్డి ఈ ఎన్నికల్లో మరోసారి నెగ్గుతారా,లేక కాంగ్రెస్,బిజెపి ప్రచార హోరుకు ఓటమి పాలవుతారా అనే సందోహం కలుగుతుంది.బిజెపి పార్టీ బిఆర్ఎస్ ఓట్లను చీలుస్తుందనే ప్రచారం ఉన్నప్పటికీ ధర్మారెడ్డి మాత్రం తనదే గెలుపు అంటున్నారు.బిఆర్ఎస్ పార్టీపై ప్రజల్లో పూర్తి వ్యతిరేకత ఉందని,అన్ని ప్రభుత్వ కార్యకలాపాల్లో అవినీతికి పాల్పడి రాష్ట్రాన్ని నాశనం చేశారని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి ఆరోపిస్తున్నారు టిఆర్ఎస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజల ముందు ఉంచేందుకు తన వంతుగా కృషి చేస్తున్నారు.రెండవసారి కేసీఆర్ తనకు టికెట్ ఇచ్చినందున తనను గెలిపించాలని ప్రజలను అభ్యర్థిస్తున్నారు.బిజెపి అభ్యర్థి పగడాల కాళీ ప్రసాద్ రావు పట్టణంతో పాటు పరిసర గ్రామాల్లో పర్యటిస్తున్నారు.బీసీలు,కాపులు తనవైపే ఉన్నారంటూ ఈ ఎన్నికల్లో తన విజయం ఖాయమంటున్నారు.అవినీతిలో కూరుకుపోయిన రాష్ట్రానికి బిజెపి సేవలు తప్పక అవసరమన్నారు.బిఆర్ఎస్,కాంగ్రెస్,బిజెపిలు ఎవరి ప్రచార జోరులో వారు ఉన్నారు.గెలిచేందుకు ముగ్గురూ తీవ్రంగా కృషి చేస్తున్నారు.ఒకవైపు సిటింగ్ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, మరోవైపు డాక్టర్‌గా పేరుగాంచిన కాళీ ప్రసాద్, ఇంకోవైపు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డిలు తీవ్ర పోటీ పడుతున్నారు.ఈ నేపథ్యంలో ఓటర్లు ఎవరి వైపు మొగ్గచూపుతారో అర్థంకాని పరిస్థితి నెలకొంది.

## స్వరాష్ట్రంలో పథకాలకు నోచుకోని ఉద్యమకారులు:ప్రొఫెసర్ కోదండరాం

నర్సంపేట, నవంబర్ 6, ప్రభాతవార్త

ఉద్యమకారుల పోరాటంలో విద్యార్థుల ఆత్మ బలిదానంలో సిద్ధించిన



తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులు నియంత నీడలో సంక్షేమ పథకాలకు కూడా నోచుకోలేదని ప్రొఫెసర్ కోదండరాం ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం పత్రికా సమావేశంలో ఉద్యమ సమయంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఆత్మ బలిదానం చేసుకున్న విద్యార్థి నాయకుడు దండెం రతన్ కుమార్, ఉద్యమకారులు కలువగా వారితో సంభావిస్తూ స్వరాష్ట్రంలో స్వేచ్ఛ,సామాజిక న్యాయం,సమాన అభివృద్ధికి సంకెళ్ల వేయబడ్డాయని నిరసనలతో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులను అణిచివేయడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.హక్కుల కోసం నిరసనలు వ్యక్తం చేస్తే అక్రమ కేసులు బనాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశరెట్టిన సంక్షేమ పథకాలు కూడా కనీసం ఉవ్యమకారులకు,అర్హులైన వారికి అందించకనోవడం శోచనీయమని,నియంత పోకడలు,దొర అహం కారానికి ఎమ్మెల్యేల విధానాలు అద్దం పడుతున్నాయని దిరగబడదాం తరిమికొడదాం. మరోసారి ఉద్యమకారులు అందరూ తెలంగాణ ఉద్యమ స్పూర్తితో ఈ ఎన్నికల్లో తిరగాలని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెచ్చు కుందామని కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉద్యమ ఆకాంక్షలు నెరవేర్చు కుందామని ధీమా వ్యక్తం చేశారు.

## గోపాల్‌పూర్‌లో వరిదాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు

ఎల్కతుర్తి నవంబర్ 06 ప్రభాతవార్త:

మండలంలోని గోపాల్‌పూర్ గ్రామంలో ది గోపాల్‌పూర్ రైతుసేవా పరస్పర సహకార సంఘం ఆధ్వ్యంలో కొనుగోలు కేంద్రం సెంటర్ ఏర్పాటు చేశారు. ఈ సంధర్భంగా మండల ఏఓ రాజ్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి గింజ ప్రభుత్వ పరంగా కోనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని రైతులు వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి యశోద రాజేశ్వర్ రావు, అధ్యక్షులు జి,లక్ష్మీ నారాణ, ఎఈఓ.తిరుపతి, సంఘ పాలకవర్గ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ తూర్పు జనమంతా నరేందర్ వైపే

## మీ అభివృద్ధిలో నేను భాగస్వామ్యమయ్యా.. నా గెపుపునకు తోడ్పాటు అందించండి

### గౌడ కులస్తులతో ఆత్మీయ సమ్మేళనం

### చింతల్‌ను రోల్ మోడల్‌గా తీర్చి దిద్దుతాం

### తూర్పు బిఆర్ఎస్‌లో కొనసాగుతున్న చేరికలు

*వరంగల్ ప్రతినిధి, నవంబర్ 06, ప్రభాతవార్త*

వరంగల్ తూర్పు నియోజకవర్గ ఉర్సు కరీమాబాద్‌లో నాగపూరి సంజయ్‌బాబు అధ్యక్షతన సోమవారం ఏర్పాటు చేసిన గౌడ కులస్తుల ఆత్మీయ సమ్మేళనానికి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ గౌడ కులస్తులకు గులాబీ



సర్కారు ముఖ్యమంత్రి కేసిఆర్ఎస్ ఎంతో సహాయ సహకారాలు అందిస్తామన్నారు. నియోజక వర్గంలో గౌడ కులస్తులకు తాను ఎల్లపుడూ అందుబాటులో ఉండి సిసి రోడ్డు, కమ్యూనిటీ హాల్, గుడిచుట్టూ ప్రహారీ గోడ నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. కళ్ల ముందు జరిగిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేసి ఓరుగల్లు తూర్పు అభివృద్ధికి సహకరించాలని కోరారు.

**బిఆర్ఎస్‌లో యువత పెద్దఎత్తున చేరికలు**

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 24, 25వ డివిజన్‌లోకు చెందిన మైనార్టీ నాయకులు, ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు యువత సోమవారం ఎవీఎం కళాశాల వద్ద ఉన్న ఎమ్మెల్యే నివాసంలో నన్నపునేని నరేందర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో పెద్ద ఎత్తున చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం నియోజకవర్గంలోని పలు డివిజన్‌లో ముస్లిం మైనార్టీ సోదరులు నిర్వహించిన గ్యార్మీ వేడుకల్లో పాల్గొన్నారు. మైనార్టీలకు ప్రభుత్వం ద్వారా అమలైన పథకాలు వివరించి తాను అత్యధిక మెజార్టీతో గెలిపించా లని కోరారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రతప్యేక వరాలను ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు వారు పూర్తి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో డిప్యూటీ మేయర్ రిజ్వాన షమీమ్ మసూద్, కార్పొరేటర్లు పుర్ఖాన్, పోశాల పద్మ, మాజీ కార్పొరేటర్లు చైర్మన్లు, డివిజన్ ఇన్‌ఛార్జిలు,



ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నామినేషన్ పత్రాలు నిశితంగా పరిశీలించాలి

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య

### రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ల ప్రక్రియ పరిశీలన

*వరంగల్ ప్రతినిధి, నవంబర్ 05, ప్రభాతవార్త*

2023 శాసన సభ సాధారణ ఎన్నికల్లో అభ్యర్థులు దాఖలు చేసే నామినేషన్ పత్రాలను నిశితంగా పరిశీలించాలని, జిల్లా ఎన్నికల



అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ పర్వం శుక్రవారం నుంచి ప్రారంభం కావడంతో మూడో రోజు జిడబ్ల్యు ఎంసిలో ఏర్పాటు చేసిన 106 వరంగల్ తూర్పు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో జరిగే నామినేషన్ ప్రక్రియను ఆమె పరిశీలించారు. గత శుక్రవారం నుంచి సోమవారం వరకు ఐదుగురు అభ్యర్థులు ఆరు నామినేషన్ ప్రక్రియ సమర్ధవంతంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆర్ఓ, షేక్ రిజ్వాన్ బాషా కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా డిఇఓ ఎలెక్టోరల్ పరిశీలన గదిని, నోటీసు బోర్డు ప్రదర్శించిన నామినేషన్ల వేసిన వివరాలు, నామినేషన్ సహాయ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు.



ఈ సందర్భంగా డిఈఓ మాట్లాడుతూ నామినేషన్ దాఖలుకు వచ్చే అభ్యర్థులకు నామినేషన్ పత్రాలు 2బిలను రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద ఉచితంగా అందించాలన్నారు. నియోజకవర్గానికి సంబంధించిన ఓటరు జాబితాలను అభ్యర్థులు పరిశీలించు కోవడానికి వీలుగా పోలింగ్ కేంద్రం వారీగా జాబితాను అందు బాటులో ఉంచాలని, అదేవిధంగా ఆన్ లైన్ ద్వారా కూడా పరిశీలించుకునే ఏర్పాట్లు చేయాలని తెలిపారు. నామి నేషన్ పత్రాల నమోదులో అభ్యర్థులకు సిబ్బంది సహకరించి ప్రతి కాలంలో నమోదు చేసేలా చూడాలని సూచించారు. సెక్యూరిటీ డిపాజిట్ అనంతరం రిటర్నింగ్ అధికారికి అభ్యర్థి నామినేషన్ పత్రాలు సమర్పించినపుడు ఆనెగ్జర్ 19, ఫార్మాట్ 26 అఫిడవిట్, బ్యాంక్ ఖాతా, కుల ధ్రువీకరణ, ఫొటోలు, ఇతర నియోజకవర్గానికి చెందిన వారైతే ఓటు వివరాలు తెలిపే సర్టిఫైడ్ కాపీ, అభ్యర్థి పోటీ చేసే పార్టీ గుర్తులను తెలియజేశారా లేదా, మొదలైన వాటిని పరిశీలించారు. నామినేషన్ స్వీకరణ అనంతరం స్క్రూటీనికి సంబంధించిన సమయాన్ని అభ్యర్థులకు తెలియజేయాలని కోరారు. నామినేషన్ సమర్పించిన అనంతరం అభ్యర్థులకు ఎన్నికల ప్రవర్తన నియమావళికి సంబంధించిన వివరాలు తెలియజేసే అభ్యర్థుల కరదీపిక తదతర అందించాలని, నామినేషన్‌తఓ పాటు అభ్యర్థి సమర్పించిన పత్రాల వివరాలు నమోదు చేసుకోవలని సూచించారు. పార్టీలకు చెందిన వారి ఖర్చులను పార్టీ పేరుతో ఏర్పాటు చేసిన రిజిస్టర్‌లో ఇండిపెండెంట్ అభ్యర్థులకు సంబంధించిన ఖర్చులను షాడో రిజిస్టర్‌లో నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఓ షేక్ రిజ్వాన్ బాసా, అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్, ఎఆర్ఓ మహ్మద్ ఇక్బాల్, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హసన్‌పర్తిలో కాంగ్రెస్‌కు భారీషాక్

## బిఆర్ఎస్‌లోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే ఆరూరి రమేశ్

*హసన్‌పర్తి నవంబర్ 06 ప్రభాతవార్త:*

హసన్‌పర్తి మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సిటీ ప్రదాన కార్యదర్శి బొక్క కుమార్ సోమవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తన అనుచరులతో వంద మందికి పైగా నియోజకర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరూరి రమేశ్ సమక్షంలో చేరారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కెసిఆర్ ప్రవేశ పెట్టిన మెనిఫెస్టోకి ఆకర్శితులై ఇతర పార్టీనుండి నాయకులు కార్యకర్తలు ప్రజలు స్వఛ్ఛందంగా చేరుతున్నారని బిఆర్‌స్‌తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. పార్టీలో చేరిన వారిలో జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యాక్షురాలు బొక్క మార్థమ్మ, మాజీ ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు మేకల రమేశ్, సోనియా, శ్రీధర్ గౌడ్, బోడ అయిలయ్య జన్ను సురేందర్, ప్రేమ్ కుమార్, మొగిలి, రవిందర్, ప్రభాకర్, సుమన్, అనిల్, ఇసాన్, రవి, జ్యోతి, అనిల్, భాగ్య, ఇందిరా, రమ, మల్లికాంబ, ప్రేమలత, స్వప్న, రంజిత్, నవీన్, సమలత, తదితరులు ఉన్నారు, ఈ



కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పాపిశెట్టి శ్రీధర్, ఉపాధ్యక్షులు ఇమ్మడి రాజేందర్, సీనియర్ నాయకులు రవిందర్, సతీష్, యూత్ అధ్యక్షులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




# బీఆర్ఎస్ నుండి బీజేపిలోకి చేరికలు

*నడికూడ,ప్రభాతవార్త:*



నడికూడ మండలంలోని సర్వా పూర్ గ్రామ బీఆర్ఎస్ సీనియర్ నాయ కులు భోగి రాజయ్య, భోగి చెన్నయ్యలు గ్రామ ఉప సర్పంచ్ దండు సురేష్ ఆద్వర్యంలో బీజేపి అభ్యర్థి కాళీప్రసాద్ సమక్షంలో బీజేపిలో చేరారు.ప్రతీ ఒక్కరు పార్టీ గెలుపు కోసం కృషి చేయాల న్నారు.ఈ సందర్భంగా కాళీప్రసాద్ మాట్లాడుతూ గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి కేంద్ర ప్రభుత్వ నిదులతోనే అని అన్నారు.కేంద్ర ప్రభుత్వ నిదులతోనే గ్రామాలు అభివృద్ధి జరుగుతున్నాయని అన్నారు.తెలంగాణ అభివృద్ధి చెందాలంటే బీజేపితోనే సాద్యమని వచ్చే ఎన్నికల్లో పరకాలలో బీజేపికి అవకాశం ఇవ్వాలని కోరారు.అదేవిదంగా పార్టీ కోసం పని చేసే ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని పరకాలలో బీజేపి విజయభేరి మోగించాలని అన్నారు.

# కాంగ్రేస్ పార్టీలో కొనసాగుతున్న చేరికలు

### కష్టపడ్డ ప్రతీ కార్యకర్తకు పార్టీలో సముచిత స్థానం-రేవూరి

*నడికూడ,ప్రభాతవార్త:*



కాంగ్రేస్ పార్టీలో చేరికల పరంపర కొనసాగుతుంది.పార్టీలో కష్టపడ్డ ప్రతీ కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తామని పరకాల నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు.రాష్ట్ర అభివృద్ధి కాంగ్రేస్‌తోనే సాద్యమన్నారు.పార్టీ సీనియర్ నాయకుడు రాయపర్తి గ్రామానికి చెందిన పర్నెం మల్లారెడ్డి,పులిగిల్ల గ్రామ కమిటి అద్యక్షుడు బల్లు రమేష్ ఆద్వర్యంలో రాయపర్తి,పులిగిల్ల గ్రామాల నుండి కాంగ్రేస్ పార్టీలో చేరారు. రాయపర్తి గ్రామానికి చెందిన మాదారం సొసైటీ మాజీ వైస్ చైర్మన్ చెలుమల్ల సురెందర్‌రెడ్డి,గ్రామంలోని డెంగు రాజు,దొంగల వినయ్‌లు,పులిగిల్ల గ్రామం నుండి బీఆర్ఎస్ మండల నాయకుడు నల్ల సుభాష్‌రెడ్డి, ఉద్యమ నాయ కులు నల్ల శ్రీనివాస్‌రెడ్డి,నల్ల కిరణ్‌రెడ్డి,నల్ల ఇంద్రసేనా రెడ్డి,నల్ల పద్మా కర్‌రెడ్డి, గంగిడి అశోక్‌రెడ్డి,బోజ మహేందర్ రెడ్డి,ఎలుక మల్లారెడ్డి, పాలకుర్తి సురేష్,మాటూరి సతీష్‌లు కాంగ్రేస్‌లో చేరగా పరకాల కాంగ్రేస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాశ్‌రెడ్డి వారికి పార్టీ కండువ కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో టిపీసీసీ ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య, మండల అద్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్,మండల మహిళా అద్యక్షురాలు బోగం కమల,కాంగ్రేస్ నాయకులు గన్నోజు శ్రీనివాస్,మండల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# నడికూడ చెక్‌పోస్టు వద్ద రూ.3లక్షల నగదు సీజ్

*నడికూడ,ప్రభాతవార్త:*

ఎన్నికల కోడ్ నేపద్యంలో నడికూడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పోలీసు చెక్‌పోస్టు వద్ద సోమవారం వాహన తనిఖీలలో 3లక్షల రూ.నగదు పట్టుబడింది.వాహన కార్ నంబర్ టీఎస్25ఎఫ్7942లో 3 లక్షల నగదును తీసుకెళ్తున్నట్టు గుర్తించారు.ఈ నగదుకు సంబందించి వాహనదారుడు శ్రీనివాస్ సరైన ఆదార పత్రాలు చూపని కారణంగా నగదు సీజ్ చేసి ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అప్పగించినట్లు పరకాల ఎస్సై రవిందర్ తెలిపారు.

జనగామ వార్త

# ప్రజలు కాంగ్రెస్‌ను కోరుకుంటున్నారు

## -కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

బచ్చన్నపేట, నవంబరు 6 ప్రభాతవార్త : ప్రజలు కాంగ్రెస్ పాలనను కోరకుంటున్నారని స్థానికుడినైన తనను ఆదరించి గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పార్టీ కార్యాలయంలో మండలంలోని కొన్నె, గోపాల్‌నగర్ గ్రామాల నుంచి భారీగా వివిధ పార్టీల నుంచి అధికసంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కొమ్మూరి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్‌వైపు చూస్తున్నారని అన్నారు. జనగామ పాత చేర్యాల నియోజకవర్గంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, కరువుతో అల్లాడిపోతున్న రైతాంగాన్ని ఆదుకోవడానికి దేవాదుల నీరు వచ్చేలా కృషి చేశానన్నారు. ఆ నీటితోనే ఈ



ప్రాంతం సస్యశ్యామలం అయ్యిందని, అన్నదాతల కష్టాలుతీరాయన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అన్నదాతలకు ఇంతవరకు పంట రుణమాఫీ చేయలేదని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మరుక్షణమే మొదటిసంతకాన్ని రెండులక్షల రుణమాఫీపై పెడుతామని తెలిపారు. కార్యక్రమంలో పార్టీసీనియర్ నాయకులు నల్లగోని బాలకిషన్‌గౌడ్, జంగిటి విద్యానాథ్, వంచ వెంకట్‌రెడ్డి, అల్వాల ఎల్లయ్య, ఎండి.మసూద్, జ్యోతిభాస్కర్, కోడూరి మహాత్మాచారి, ఉమ్మెంతల మల్లారెడ్డి, పడమటి కేశ్వాపూర్ సర్పంచ్ గిద్దెల రమేష్, సిద్దులు, రాములు, రమేష్, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## జిల్లాలో రెండురోజుల్లో పది నామినేషన్ల దాఖలు

ప్రభాతవార్త ప్రతినిధి జనగామ :



జనగామ జిల్లాలోని మూడు నియోజకవర్గాలలో మూడురోజుల వ్యవధిలో మొత్తం పది నామినేషన్లు దాఖలయ్యాయి. జనగామ నియోజకవర్గం పరిదిలో శనివారం రోజు స్వతంత్ర అభ్యర్థిగా చెగూరి అంజయ్య నామినేషన్ దాఖలు చేయగా, సోమవారం స్వతంత్ర అభ్యర్థిగా చెవిటి అర్జున్ నామినేషన్ దాఖలు చేశారు. అదేవిధంగా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం(ఎస్సీ) మొదటి రోజు స్వతంత్ర అభ్యర్థిగా బల్లెపాక రాజేశ్ నామినేషన్ దాఖలు చేయగా శనివారం రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియాకు చెందిన మారపాక రమేష్ నామినేషన్ వేయగా సోమవారం హన్మకొండ జిల్లా ధర్మసాగర్ కుచెందిన ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థిగా కొట్టె ఏసోబు నామినేషన్లను దాఖలు చేశారు. అదేవిధంగా పాలకుర్తి నియోజకవర్గంలో మొదటిరోజు మంద యాకమల్లు స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయగా, శనివారం స్వతంత్ర అభ్యర్థిగా బాదాం సృజనారెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. సోమవారం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఎర్రబెల్లి దయాకర్‌రావు ఒక సెట్ నామినేషన్ పత్రాలు దాఖలు చేయగా, బీఆర్ఎస్ పార్టీ తరుపున ఎర్రబెల్లి ఉషాదేవి ఒకసెట్ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. అలాగే ధర్మసమాజ్‌పార్టీ తరుపున బూడిద సునీల్ నామినేషన్ దాఖలు చేశారు. మొత్తం మూడు నియోజకవర్గాల వారీగా ఇప్పటివరకు పది నామినేషన్లు దాఖాలు అయ్యాయి.

## కొమ్మూరి గెలుపుకోసం మహిళా కాంగ్రెస్ ప్రచారం

జనగామ టౌన్, నవంబరు 6 ప్రభాతవార్త : జనగామ జిల్లాకేంద్రంలోని కుర్మవాడ, వీవర్స్ కాలనీలో కాంగ్రెస్‌పార్టీ మహిళ పార్టీ నాయకులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి గెలుపుకోసం సోమవారం గడప గడపకు తిరుగుతూ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను వివరించారు. ఈసందర్భంగా కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కోడలు కొమ్మూరి దివ్య కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో భువనగిరి మహిళ కాంగ్రెస్ అబ్జర్వర్ శాంతా ఫిలిం, జనగామ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిరా, మున్సిపల్ కౌన్సిలర్ వంగాల కళ్యాణి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఆలేటి లక్ష్మి, సిద్దెంకి గ్రామ సర్పంచ్ సుంకరి నిర్మల, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని జయ, చెనోజు విజయలక్ష్మి, బిర్రు చందన, బిర్రు శ్రీలత, మునిబేగం, కూకట్ల సుజాత, బీమానాదం చందన, ఎనగందుల లావణ్య పాక్స్ వడ్లకొండ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, ఆలేటి సిద్దిరాములు, జాయ మల్లేశ్, బోరెల్లి సిద్దులు, బిర్రు సత్యనారాయణ, ఎనగందుల వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



## నామినేషన్ వేసిన మంత్రి సతీమణి ఉషాదయాకర్‌రావు

పాలకుర్తి, నవంబరు 6 ప్రభాతవార్త :



తెలంగాణ సాధారణ అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా పాలకుర్తి బీఆర్ఎస్ పార్టీ తరుపున ఎర్రబెల్లి దయాకర్‌రావు సతీమణి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు నామినేషన్ దాఖలు చేశారు. సోమవారం మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. తన నామినేషన్‌పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌కు అందచేశారు. ఆమెవెంట తొర్రూరు జడ్పీటీసీ మంగళంపల్లి శ్రీనివాస్,దేవరుప్పుల సర్పంచ్ ఈదునూరి రమాదేవి పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీలో చేరిక

దేవరుప్పుల, నవంబరు 6 ప్రభాతవార్త :



దేవరుప్పుల మండలం పెద్దతండా గ్రామానికిచెందిన కాంగ్రెస్ పార్టీ యువకులు గుగులోతు సురేష్, నరేష్, గుగులోతు వెంకన్న, ప్రశాంత్, భూక్య సందీప్, ఆంబోతు రాములు, గుగులోతు సురేష్ సోమవారం మంత్రి దయాకర్‌రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఇన్‌చార్జి మాజీ ఎంపీపీ కొల్లూరి సోమయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ రాంసింగ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింతరవి, మేకల సంపత్, మండలపార్టీ యూత్ అధ్యక్షుడు బానోతు నవీన్‌నాయక్, గుగులోతు రాములు, గుగులోతు పవన్, గుగులోతు రాంసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పార్టీకి రాజీనామా చేసిన ప్రదీప్‌రెడ్డి, కాసాని ఎర్రయ్య

దేవరుప్పుల, నవంబరు 6 ప్రభాతవార్త :





పాలకుర్తినియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్‌నాయకుడు అల్లం ప్రదీప్‌రెడ్డి, సీనియర్ నాయకులు కాసాని ఎర్రయ్యసోమవారం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి తమ లేఖను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికోసం జిల్లాలో దాదాపు పన్నెండు మండలాల్లో పార్టీ సభ్యత్వాలు చేయడానికి నియోజకవర్గంలోపోటీచేసిన అభ్యర్థి పాలకుర్తి విడిచి వెళ్లినా కూడా అధికార పార్టీ కుట్రలకు వెనుకాడకుండా నిలబడి పార్టీ అభివృద్ధి కోసం కృషిచేసినందుకు అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కానీ గత నాలుగునెలలుగా పార్టీలో జరుగుతున్న పరిణామాలు తనను తీవ్రంగా కలచివేశాయన్నారు. పార్టీలో సభ్యత్వం లేని వారి వైఖరితో పార్టీ నాయకులను, కార్యకర్తలను అవమానించే ప్రయత్నం చేశారని, అధిష్టానంతో మాట్లాడే ప్రయత్నం చేసినాకూడా ఎవరూ వినే ప్రయత్నం చేయలేదన్నారు. దానికి మనస్థాపంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా క్రియాశీల సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.

## బీఆర్ఎస్ పార్టీనుంచి కాంగ్రెస్‌లో చేరికలు

దేవరుప్పుల, నవంబరు 6 ప్రభాతవార్త : దేవరుప్పుల మండలం గొల్లపల్లి గ్రామం నుంచి బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు పెద్దికృష్ణమూర్తి ఆధ్వర్యంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో బీఆర్ఎస్ పార్టీ ఉపసర్పంచ్ తీగల యాకన్న, తీగల రామచంద్రు, తీగల వీరస్వామి, గొడిశాల సోమయ్య, బట్ట ప్రకాష్; దూదిమెట్ల భయ్యాలు, తీగల వెంకన్న ఉన్నారు. కార్యక్రమంలో దయ్యాల వెంకటేశ్, బట్ట అబ్బయ్య, తీగల అంజయ్య, వంగాల మల్లయ్య, గొల్లపల్లి సోషల్ మీడియా కన్వీనర్ కడారి అంజయ్య, దేవరుప్పుల పట్టణ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రెడ్డిరాజుల ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.



# దొంగల ముఠా బీఆర్ఎస్ పార్టీ.. నమ్మి మోసపోవద్దు

## - బీజేపీ అభ్యర్థి విజయరామారావు



***జఫర్‌గడ్, నవంబరు 6 ప్రభాతవార్త :*** ప్రజలను మోసం చేయడానికి మరోసారి అనేక హామీలతో బీఆర్ఎస్ పార్టీ ముందుకు వస్తున్నదని, నమ్మి మోసపోవద్దని ఆ పార్టీ దొంగల ముఠా అని స్టేషన్‌ఘన్‌పూర్ బీజేపీ అభ్యర్థి గుండె విజయ రామారావు అన్నారు. సోమవారం మండలంలోని ఉప్పుగల్ కూనూరు గ్రామాల్లో సోమవారం బీజేపీ అభ్యర్థి విజయరామారావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రావడంకోసం ఎంతోమంది ఎన్నో కులాలు అందరు కలిసి పోరాటం చేస్తేనే తెలంగాణ వచ్చింది కానీ ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చని సీఎం కేసీఆర్ అని విమర్శించారు. తెలంగాణ రావడంకోసం కేసీఆర్ ఎన్నో అబద్ధాలు ఆడారని దళిత ముఖ్యమంత్రిని చేస్తానని చెప్పి ఆయనే ముఖ్యమంత్రి అయ్యాడని ఎద్దేవా చేశారు. తెలంగాణకు అడ్డుపడ్డ నాయకులే ఈరోజు ఆపార్టీలో ఉన్నారని దళితబంధు పేరుతో దళితుల నుంచి ఎన్నో లక్షలు కాజేశారని ఆరోపించారు. కేసీఆర్ కుటుంబం రాజ్యమేలుతుందని విమర్శించారు. గతంలో అధికారంలో ఉన్న ఎమ్మెల్యేలు మంత్రిగా ఉండి ఎంతో అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. తెలంగాణలో బీజేపీ రాష్ట్రంలో అధికారం చేపడితే ప్రధాని నరేంద్రమోడీ బీసీ ముఖ్యమంత్రిని చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఏ గ్రామంలో చూసినా కేంద్ర ప్రభుత్వం నిధులు కనపడుతన్నాయని తెలిపారు. బీజేపీ ఎప్పుడు ప్రజలను నమ్మించి మోసం చేయలేదని, దీనికి నిదర్శనమే ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. దేశానికే దళిత మహిళను అత్యున్నత స్థానంలో కూర్చోబెట్టారని తెలిపారు. ప్రజలు ఇప్పటికైనా గ్రహించి మోసం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ ఓడించి బీజేపీని ఆదరించి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సిద్దయ్య, చిలుక విజయ్‌రావు, ఐలోని అంజలి, తౌడు సురేష్, సింగార రమేష్, మేకల పవన్, సురేందర్, బుర్ర తిరుపత, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష మెజారిటీయే లక్ష్యం

***దేవరుప్పుల, నవంబరు 6 ప్రభాతవార్త :*** పాలకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేఅభ్యర్థిగా పాలకుర్తి మండలకేంద్రంలోని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో తొలి నామినేషన్ సెట్‌ను మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు దాఖలు చేశారు. ఈసందర్భంగా సోమవారం బీఆర్ఎస్ పాలకుర్తి నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో మండలంలోని ముఖ్యనాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు లక్ష మెజార్టీతో హ్యాట్రిక్ సాధించడమే ఖాయమని, మంత్రి విజయం కోసం పార్టీ శ్రేణులమంతా సమన్వయంతో కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు తీగల దయాకర్‌గౌడ్, జిల్లా నాయకులు పల్లాసుందర్ రాంరెడ్డి, బీఆర్ఎస్ మండల ముఖ్యనాయకులు ఏల సుందర్, మండలపార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి, నాయకులు శీల తిరుమలేష్, కారుపోతుల యాదగిరి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పల్లాను అధిక మెజార్టీతో గెలిపించాలి

***బచ్చన్నపేట, నవంబరు 6 ప్రభాతవార్త :***



జనగామ జిల్లాను అభివృద్ధి చేసేందుకే పల్లారాజేశ్వర్‌రెడ్డిని సీఎం కేసీఆర్ ఇక్కడికి పంపించారని, పల్లా ఇక్కడికి రావడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని రైతుబంధు జిల్లా అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి అన్నారు. సోమవారం బచ్చన్నపేట పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపుకోసం ప్రతీ కార్యకర్త సైనికుడి వలె పనిచేయాలని, ప్రభుత్వం ఏర్పాటు అయిన కాడినుంచి కేసీఆర్ నాయకత్వంలో పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృదినదని ఇంటింటికి తిరిగి వివరించాలన్నారు. పల్లాను అధిక మెజార్టీతో గెలిపించి కేసీఆర్‌కు కానుకగా ఇచ్చి నియోజకవర్గ అభివృద్ధికి ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. సమావేశంలో బొడిగం చంద్రారెడ్డి, పులిగిల్ల పూర్ణచందర్, పందిపెల్లి సిద్దిరాంరెడ్డి, గంధమల్ల నరేందర్, వడ్డేపల్లి ఉపేందర్‌రెడ్డి, కోనేటి స్వామి, ముశినిరాజు, కైసర్ పాల్గొన్నారు.

# వ్యవసాయరంగానికి పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం

## - కాంగ్రెస్ పార్టీ మోసపూరిత మాటలు నమ్మొద్దు

## - బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి



***జఫర్‌గడ్, నవంబరు 6 ప్రభాతవార్త :*** దేశానికి ఆదర్శంగా నిలిచిన బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు అండగా నిలిచి ఆదరించాలని స్టేషన్‌ఘన్‌ఫూర్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. సోమవారం మండలంలోని ఓబులాపూర్, ముగ్దుంతండా, తమ్మడపల్లి జి, తిమ్మాపూర్, హిమాయత్‌నగర్, సూరారం గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ గ్రామ కార్యకర్తలు విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా హాజరైన కడియం శ్రీహరి మాట్లాడుతూ తనను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే గ్రామంలోని అన్ని కులాల వారికి కమ్యునిటి హాళ్లను మంజూరు చేస్తానన్నారు. నేను తప్పుచేయను, ఎవరికి తలవంపులు తీసుకరాను అని తెలిపారు. కాంగ్రెస్ మాయమాటలకు మోసపోయి ఓటు వేస్తే తెలంగాణకు మళ్లీ కష్టాలు మొదలవుతాయని, ప్రజలు ముఖ్యంగా రైతులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. రైతులకు 24గంటలు కరెంటు, రైతుబీమా సకాలంలో ఎరువులు, మందులు అందుతున్నాయన్నారు. పదేళ్ల కాలంలో ఎక్కడా కరెంటుకోసం ఎరువులకోసం ధర్నాలు చేసిన దాఖలాలు లేవని, తండాను గ్రామపంచాయతీగా చేసినట్లు ఘనత తెలంగాణ రాష్ట్రానికి దక్కుతుందన్నారు. రాష్ట్రంలో ప్రజలకోసం సీఎం కేసీఆర్ దృష్టిలో ఉంచుకుని మేనిఫెస్టో రూపొందించారని తెలిపారు. దీన్ని కాపీకొట్టి కాంగ్రెస్ ప్రచారం చేస్తున్నారని, ఎట్టిపరిస్థితుల్లో నమ్మవద్దని అన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ అన్నం బ్రహ్మారెడ్డి, పాక్స్ చైర్మన్ తీగల కరుణాకర్‌రావు, జడ్పీటీసీ బేబి శ్రీనివాస్, ఎంపీపీ సుదర్శన్, మార్కెట్ చైర్మన్ గుజ్జరిరాజు, సర్పంచ్‌లు నీరజరెడ్డి, పద్మ అశోక్, జ్యోతి నాగరాజు, జైపాల్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు నరేష్, జైపాల్‌రెడ్డి, కనకయ్య, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి వార్త

## సీపీఎం గెలుపునకు కృషిచేయాలి

***తరిగొప్పుల, నవంబరు 6 ప్రభాతవార్త :***



ప్రజల పక్షాన అనునిత్యం న్యాయపోరాటం చేసేది కమ్యునిస్టులేనని సీపీఎం జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మోకు కనకారెడ్డి అన్నారు. తరిగొప్పుల, నర్మెట మండలాల పార్టీ ఇన్‌చార్జి భూక్యచందునాయక్ అధ్యక్షతన మండలకేంద్రంలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కనకారెడ్డి మాట్లాడుతూ వామపక్ష, ప్రజాతంత్ర సామాజిక లౌకిక పోరాట శక్తులకు మద్దతు ఇచ్చి అధిక మెజార్టీతో గెలుపుకు కృషిచేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గతంలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు ప్రజలు అవకాశం ఇచ్చారని ఈసారి సీపీఎం అభ్యర్థి అయిన తనకు ఓటువేసి గెలిపించాలని కనకారెడ్డి కోరారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి యాకన్న, తరిగొప్పుల మండల నాయకులు మహేందర్, పాండ్యాల అంజయ్య, చింతల బుచ్చయ్య, శ్రీనివాస్, పాండ్యాల రమేష్, చింతల రాజు,యోహాన్, సమ్మయ్య, గట్టయ్య, నరసింహులు, పర్షి, చామంతుల సంపత్, హమాలీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## సభ స్థలాన్ని సందర్శించిన ఝాన్సీరెడ్డి

***దేవరుప్పుల, నవంబరు 6 ప్రభాతవార్త :***



పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి యశస్విని ఝాన్సీ రెడ్డి నామినేషన్ సందర్భంగా ఈనెల 9న రేవంత్‌రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరు కానున్న సందర్భంగా జరిగే పాలకుర్తి విజయభేరి సభ ప్రాంగణాన్ని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డి సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాపాక సత్యనారాయణ, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కడియం సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు

***రఘునాథపల్లి, నవంబరు 6 ప్రభాతవార్త :***



బీఆర్ ఎస్ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై రఘునాథపల్లి మండలం కంచన పల్లి గ్రామానికి చెందిన కురుమ సంఘం, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి సమక్షంలో పార్టీలో చేరారు. సోమవారం పార్టీ మండల అధ్యక్షులు వారాల రమేష్ యాదవ్, గ్రామసర్పంచ్ గవ్వాని విజయనాగేశ్వర్‌రావు, ఎంపీటీసీ కేమిడి రమ్య రాజు ఆధ్వర్యంలో గ్రామాలకు చెందిన వారు అధికసంఖ్యలో బీఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి కడియం శ్రీహరి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన కార్యకర్తలను కంటికి రెప్పలా కాపడుకుంటానని కడియం శ్రీహరి తెలిపారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు గుండె జోసఫ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# అమరవీరుల వర్ధంతి సభలను విజయవంతం చేయాలి

**భూపాలపల్లి, నవంబర్06, ప్రభాతవార్త**

అమరవీరుల వర్ధంతి సభలను విజయవంతం చేయాలని తెలంగాణ గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రగిరి శంకర్ కోరారు. పీడిత ప్రజల విముక్తి కోసం మార్క్సిజం లెనినిజం మావో ఆలోచన విధానం వెలుగులో కమ్యూనిస్టులు విప్లవ కారులు సాగించే దీర్ఘకాలిక ప్రజా యుద్ధ పంతయే మార్గమని అన్నారు. సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీలో పనిచేసిన ఎంతో మంది కామ్రేడ్స్ ప్రజల కోసం తన ప్రాణాలను లెక్క చేయకుండా పార్టీ సిద్ధాంతం కోసం నమ్ముకొని అసువులు బాసిన అమరవీరుల కోసం నవంబర్ 1 నుండి 9 వరకు సంస్మరణ సభలను చేపట్టి విజయవంతం చేయాలన్నారు. వీరులలో కామ్రేడ్ చారు మంజూందార్, సత్య నారాయణసింగ్, చంద్ర పుల్లారెడ్డి, దేవులపల్లి, తరిమెల నాగిరెడ్డి, పొట్ల రామనరసయ్య, పైల వాసుదేవరావు, జంపాల ప్రసాద్, సుభాస్ చంద్రబోస్, పూణేం లింగయ్య, ఎల్లన్న, కాచినపల్లి మునిమి తదితర అనేక మందిని ఎన్‌కౌంటర్‌లలో కాల్చి



అలాంటి చంపబడ్డారని, కొంత మంది భూస్వామ్య గుండాల శత్రుదాడిలో అనారోగ్యంతో అమరులయ్యారని అన్నారు. అమరవీరుల త్యాగాల పోరాట మార్గం ఎన్నటికి సజీవమని, విప్లవం లేకుండా ప్రజలకు విముక్తి శూన్యమని అన్నారు. త్యాగాల పునాదులపై ప్రజలకు ప్రత్యామ్నాయ జీవితాన్ని ఇచ్చే భవిష్యత్‌కు భరోసా ఇచ్చే నూతన ప్రజాస్వామిక విప్లవమును సాధించాలని చంద్రగిరి శంకర్ ఆ ప్రకటనలో కోరారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వంలో మోసపోయిన గిరిజనులు

### - కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్‌నాయక్

**చెన్నారావుపేట, నవంబర్ 6, ప్రభాతవార్త**

బిఆర్ఎస్ ప్రభుత్వంలో గిరిజనులు అడుగడుగునా మోసపోయారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్ అన్నారు. స్థానిక ఈర్యతండాలో గ్రామ పార్టీ అధ్యక్షుడు తాళ్లపెల్లి నర్సయ్యగౌడ్, మండల ఉపాధ్యక్షుడు నన్నెబోయిన రమేష్‌యాదవ్‌ల ఆధ్వర్యంలో సోమవారం గడపగడపకు కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా గోపాల్‌నాయక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చెప్పిన 12 శాతం రిజర్వేషన్లు నేటికి అమలు కాలేదన్నారు. అంతేగాక గిరిజన బందు ఇస్తామని చెప్పి ప్రభుత్వం మరోసారి మోసం చేసిందన్నారు. ఇలాంటి మోసపూరిత బిఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలువాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలు అమలవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే అక్కల్‌చెడతో పాటు వివిధ గ్రామాల్లో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం చేపట్టింది.

## బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

**నెక్కొండ, నవంబర్ 6, ప్రభాతవార్త**

బిఆర్ఎస్ అధికారంలోకి రావడం ద్వారానే అభివృద్ధి సాధ్యపడుతుందని ఫ్యాక్స్ చైర్మన్ మారం రాము అన్నారు. సోమవారం నర్సంపేట అభివృద్ధి ప్రధాత పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా నెక్కొండ మండల కేంద్రంలో ప్రచారం చేస్తూ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకే ఒక్కసారి నర్సంపేట బిడ్డగా మన ఆశీర్వదం పొంది శాసన సభకు వెళ్లిన పెద్ది ఇంత అగమ్యమైన అభివృద్ధి పనులు చేశాడని మరోసారి అవకాశం ఇస్తే మరిన్ని అభివృద్ధి పనులు చేసి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా ముందుకు తీసుకెళుతాడన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్ము రమేష్‌యాదవ్, పట్టణ అధ్యక్షుడు కొణిజేటి బిక్షపతి, తోట సాంబయ్య, కారింగుల సురేష్, దేవనబోయిన వీరభద్రం, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలో జోరుగా ప్రచారం

### బిఆర్ఎస్‌పై వ్యతిరేకత పెరిగింది

### గడప గడపకుకు ప్రచారంలో కొండా సురేఖమ్మ

**వరంగల్ ప్రతినిధి, నవంబర్ 05, ప్రభాతవార్త**

కాంగ్రెస్ గాలి వీస్తోందని, ఆ గాలిలో బిఆర్ఎస్ పార్టీ కొట్టుకుపోవడం ఖాయమని మాజీమంత్రి కొండా సురేఖ అన్నారు. గడపగడపకు కాంగ్రెస్ ప్రచారంలో భాగంగా సోమవారం 12, 13 డివిజన్ల పరిధిలోని దేశాయిపేట, ఎస్సీ కాలనీ, డాక్టర్స్ కాలనీ, మైనార్టీ కాలనీలో గడప గడపకు తిరుగుతూ ప్రతి కుటుంబాన్ని పలకరిస్తూ ప్రచారం నిర్వహించారు. ప్రజల దీవెనలతో కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను వివరిస్తూ వరంగల్ తూర్పు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిని మాజీ మంత్రి కొండా సురేఖ ప్రచారంతో దూసుకుపోతున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికలకు ముందు బిఆర్ఎస్ ప్రభుత్వం అమలుకు నోచుకోని హామీలు ఇచ్చి ప్రజలను మభ్య పెట్టిందన్నారు. అధికారంలోకి వచ్చాక వాటిని విస్మరించిందన్నారు. ఈ తొమ్మిదిన్నర ఏండ్లలో ఏ ఒక్కరికి డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వలేదన్నారు. యువతకు ఉద్యోగాలు లేవు, విద్యార్థులకు ఫీజు రీయంబర్సమెంట్ అందలేదు, ఒక్క డిఎస్‌సి పోస్టు భర్తీ చేయలేదుని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని చెప్పారు. హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు నల్గొండ రమేష్, సయ్యద్ వసీం, కొండా యువసేన బత్తుల వినోద్, యాకూబ్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని కోరుతూ ప్రచారం

**భూపాలపల్లి, నవంబర్06, ప్రభాతవార్త**



భూపాలపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావును గెలిపించాలని కోరుతూ సోమవారం పట్టణంలోని పలు వార్డులలో నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని కారల్‌మార్క్స్ కాలనీలో ఉప్పుగల్ల కిషోర్‌రెడ్డి ఆద్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ అభ్యర్థి హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ప్రచారం చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీలను అమలు చేయటం జరుగుతుందని, నియోజక వర్గంకు అభివృద్ధి జరగాలంటే గండ్ర సత్యనారాయణరావు హస్తం గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరారు.

## బీజేపి గెలుపు కోసం ప్రచారం

**భూపాలపల్లి, నవంబర్06, ప్రభాతవార్త**



బీజేపి భూపాలపల్లి నియోజక వర్గ అభ్యర్థి చందుపట్ల కీర్తీరెడ్డిని గెలిపించాలని కోరుతూ పట్టణంలోని సుభాస్‌కాలనీలో సోమవారం ఓబీసీ మెర్చా జిల్లా అద్యక్షులు దొంగల రాజేందర్ ఆద్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దొంగల రాజేందర్ మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చిన అనంతరం బీసీ సామాజిక వర్గంకు చెందిన వారిని ముఖ్యమంత్రిని చేయటం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ వర్గానికి చెందిన వారిని సీఎం అభ్యర్థిగా ప్రకటించిన ఏకైక పార్టీ బీజేపీ మాత్రమే అన్నారు. ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈనెల 7న హైదరాబాద్‌లో జరిగే బీసీ గర్జన సభకు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ ప్రచారంలో నాయకులు తాండ్ర హరీష్, సిల్వర్ కార్తీక్, కొనుగంటి నాగరాజు, అర్జున్, ఆకునూరి సారయ్య, వైనాల నారాయణ, అమ్ముల సంతోష్, పాసికంటి రాజేందర్, రాజు, అనిల్, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## 23వ వార్డు బిఆర్ఎస్ అధ్యక్షులుగా పెసరు నాగరాజు

**భూపాలపల్లి, నవంబర్06, ప్రభాతవార్త**



భూపాలపల్లి పట్టణ 23వ వార్డు బిఆర్ఎస్ అధ్యక్షులగా పెసరు నాగరాజును ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బిఆర్ఎస్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అద్యక్షురాలు గండ్ర జ్యోతి, ఎంఎల్‌ఎ గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశాల మేరకు 23వ వార్డు అద్యక్షులుగా పెసరు నాగరాజును పట్టణ అద్యక్షులు కటకం జనార్ధన్ నియమించినట్లు వెల్లడించారు. తన నియామకంకు సహకరించిన 23వ వార్డు కౌన్సిలర్ మేకల రజిత మల్లేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

# కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి

**భూపాలపల్లి, నవంబర్06, ప్రభాతవార్త**

భూపాలపల్లి నియోజక వర్గ ఎంఎల్‌ఎగా గండ్ర వెంకటరమణారెడ్డిని మరో మారు గెలిపించాలని కోరుతూ కోల్‌బెల్ట్ ప్రాంతంలో సోమవారం బిఆర్ఎస్ నాయకులు, తెలంగాణ బొగ్గు గని కార్మికు సంఘం ఆద్వర్యంలో నాయకులు, కార్యకర్తలు విస్తృత ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని సింగరేణి కార్మికులు నివసిస్తున్న క్రిష్ణకాలనీ, ప్లాట్స్ ఏరియా, మిలినియం క్వార్టర్స్, 1000 క్వార్టర్స్, రామప్ప కాలనీలలో భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ బడితెల సమ్మయ్య ఆద్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ మానిఫెస్టోను ఇంటింటికి వెళ్లి ఓటర్లకు అందజేసి కారు గుర్తుకు ఓటు వేసి



గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, టీబీజీకేఎస్ బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ బడితెల సమ్మయ్య, నాయకులు మెత్కుపల్లి సమ్మిరెడ్డి, బత్తుల వెంకటేశ్వర్లు, గడిపె చక్రపాణి, కొచ్చెర్ల రవికుమార్, దేవరకొండ మదు, దుబాసి రాజం తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా పట్టణంలోని రెడ్డికాలనీ 30వ వార్డులో ఆదివారం ప్రచారం నిర్వహించారు. సీఎం కేసిఆర్ బలపరచిన బిఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకట రమణారెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, పట్టణ అద్యక్షులు కటకం జనార్ధన్, నాయకులు పైడిపల్లి రమేష్, మాడ హరీష్‌రెడ్డి, బుర్ర రాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బేరసారాలకు ఇదే అదును

ప్రభాతవార్తప్రతినిధి మహబూబాబాద్

గెలుపు ఏక పక్షంగా ఉన్నప్పుడు పార్టీలో అసమ్మతి నేతలు ఉన్నా పెద్దగా పట్టించుకోరు కాని నువ్వానేనా అనేరీతిలో ప్రత్యర్దులు ఉంటే అసమ్మతినేతలను ఏదోఒకవిదంగా బుజ్జగించి దారిలోకి తేవండం కోసవ శతవిదాలా ప్రయత్నం చేస్తారు అందుకు బేరసారాలే తప్ప మరోమార్గం లేదనే వాదనవినిపిస్తుండగా ఇదే అదును ఇది తప్పితే మరల మా వైపు చూసే అవకాశం ఉండదు ఎందుకంటే దాదాపు 5ఏండ్లనుండి ఒకరిపైఅరోపణలు ప్రత్యారోపణలు ఇదే సమయంలో తమ వర్గంను కాపాడుకోవడం కోసం తామే అర్దిక భారంను భరించి తమ మద్దతు దారులు చెక్కుచెదరకుండా తమవెంటే ఉంచుకున్న నేతలకు ఈసమయంలోనే తాము ఇన్ని రోజులు పెట్టిన ఖర్చులు అప్పై మరి కొంత ముట్టజెప్పితేనే మదద్తఉ అనే రీతిలో బీష్మించుకుని కూర్చున్న నేతలను వారి కోర్కెలను తీర్చడంతో పాటు గెలిచినతర్వాత చేసే డిమాండ్లను కూడా ముందు పెడుతున్నారనే ప్రచారం నడుస్తుంది .మహబూబాబాద్ ,డోర్నకల్‌లో కాంగ్రెస్ బిఆర్ఎస్‌లో ఉన్న అసమ్మతి నేతలను దారిలో పెట్టడంకోసం ఇప్పటికే పోటిలో ఉన్న అభ్యర్దులు వారి ఇండ్లలోకి పోయి గెలుపుకుయసహకరించాలని కోరినా కొందరు సాద్యంకాదని చెప్పగా ఇన్ని రోజులు గుర్తుకు రాని మేము ఇప్పుడు అవసరం వచ్చిందా అనే ప్రశ్నలు మరికొందరు ఈ సమయం పోతే మరల రాదు ఉన్న ప్పుడే ఇల్లుచక్కబెట్టుకోవాలనే వారు ఇదే అదునుగా బావించి తమ డిమాండ్లనుముందు పెట్టడంతో సాద్యాసాద్యాలను అంచనావేసి అలాకాదు మరో మాట చెప్పాలని కోరడం దీనిపై ఇంకా చర్చలు సాగుతూనే ఉన్నవి.ప్రస్తుతం ఈరెండు నియోజకవర్గాలలో కాంగ్రెస్ బిఆర్ఎస్ నువ్వానేనా అనేరీతిలో పోటిపడుతున్నాయి ఇలాంటి సమయంలో ప్రతిఓటు ముఖ్యమే అందుకని పోటిలో ఉన్నఅభ్యర్దులు రెండు అడుగులు వెనక్కితగ్గి అసమ్మతి వారితో చర్చలు నడుపసుతున్నారు.ఇప్పటికే రెడ్యానాయక్ డోర్నకల్‌లో ఉన్నఅసమ్మతి నేతలనుకలిసి మద్దతుచకోరిన విషయం విదితమే ఇదే సమయంలో మంత్రి సత్యవతి రాథోడ్ రెడ్యామద్యవిబేదాలు ఉన్న విషయం విదితమే రెడ్యానాయక్ మంత్రిని కలిసి మద్దతు కోరాడు కాని ఏమేరకు కలిసి వస్తారు అనేది అనుమానమే ఇంకా వారు రెద్యాతో కలిసి నడవడంలేదు ఇంకా ఏమైనా డిమాండ్లు ఉన్నాయేమో కాంగ్రెస్ అభ్యర్దిఎవ్వరో ఇంకా తెలిక పోవడంతో అసమ్మతి ఎదురుచూస్తుంది.మహబూబాబాద్

విషయంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్ది శంకర్ నాయక్ ఇప్పట్టికే యంపి కవితను ఎమ్మెల్సీ రవిందర్‌రావును కలిసి సహకరించాలని కోరాడు కాని ఇదే సమయంలో ఈఇద్దరి మద్దతు దారులను మాత్రం శంకర్ నాయక్ కలువలేదు.రవిందర్‌రావు అందరు పార్టీ అభ్యర్ది గెలుపుకోసం పనిచెయ్యాలని ముందుగాకలిసి కట్టుగా గెలించాలి ఏమైన ఉంటే తర్వాత మాట్లాడు కుందాం మా అబిప్రాయంలను అదిష్టానం దృష్టికి తీసుకుఇ పోతామని చెప్పినా ఎందుకోగాని చాలా మంది బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ కండువాలు కప్పుకుంటున్నారు దీనిని కట్టడి చెయ్యడంలో శంకర్ నాయక్ వెనకబడ్డాడాలేదంటే అవసరంలేదు అనుకున్నాడో ఏమోగాని రాజినామాలపర్వం నడుస్తుంది ఇదే ఇంకా కీలక నేతలు అదేపార్టీలో ఉన్నాఅసమ్మతి రాగం విన్పిస్తూనేఉన్నారు. వారిని బుజ్జగించి దారిలోకి తేవడం కోసం నానా ఇబ్బందుపడాల్సి వస్తుంది 2018లో మాదిరిగా ఉంటే ఇబ్బందిలేదు కాని ప్రజల మూడ్‌లో తేడాకన్పిస్తుండటంతో ఏదో విదంగా అసమ్మతిలేకుండా చూసుకుని ముందుకుపోవాల్సి పూర్తి బాద్యత అ అభ్యర్దిపైననే ఉంది.నిత్యం ప్రజల్లోనే ఉంటున్నా, అసమ్మతి మాత్రం ఉంది.ఇదే అదునుగా బావించి ఏ డిమాండ్లు ముందు పెడతారో అవ్విఏ మేరకు తీరుస్తాడో చూడాలి ఇక కాంగ్రెస్ అభ్యర్ది డాక్టర్ మురళీనాయక్ కొత్త అభ్యర్ది దీనికితోడు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్ రెడ్డి మద్దతు పూర్తిగా ఉండటమేగాక డాక్టర్ గెలుపు బాద్యతను తన భజస్కందాలపై వేసుకుని ప్రచారంలో ఉన్నాడు ఈసీటుకోసం తీవ్రంగా పోటిపడ్డ బలరాం నాయక్,బెల్లయ్యనాయక్ మద్దతు దారుల వద్దకు మాత్రం పోలేదు బలరాం మద్ద దారుడుగా ఉన్న ఘనపురం అంజయ్యను మాత్రం అభ్యర్ది కలిసి మద్దతుకోరాడు ఇంకా ఉన్నకీలకనేతలను కలవాల్సి ఉంది అట్లనే బెల్లయ్యమద్దతుదారులను కలవలేదు కాంగ్రెస్‌లోకి వలసలు జోరుగా సాగుతుండటంతో అ అవసరంలేదను కుంటున్నారో ఏమోగాని అటువైగా అడుగులు పడలేదు. రెండు పార్టీల్లో అసమ్మతి ఇదే అదును అనుకుని ఉండగా వారిని ఏ విదంగా డీల్ చేసి తమ దారిలోకి ఏలా తెచ్చుకుంటారో చూడాలి కాని బిఆర్ఎస్‌కాంగ్రెస్ మద్యమాత్రం నువ్వానేనా అనేరీతిలో కన్పిస్తుంది.

## కురవి ఆలయంలో భూపాల్‌నాయక్ పూజలు

కురవి, నవంబర్6, ప్రభాతవార్త



కిసాన్ పరివార్ అధినేత భూపాల్‌నాయక్ సోమవారం భద్రకాళి సమేత వీరభద్రస్వామిని దర్శించుకున్నారు. డోర్నకల్ అసెంబ్లీ స్థానానికి స్వతంత్ర్య అభ్యర్థిగా నామినేసన్ వేయనున్న నేపథ్యంలో కురవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట డి.వై గిరి, రంగన్నగౌడ్, ఇతర నాయకులు ఉన్నారు.

## కురవి ఆలయాన్ని సందర్శించనున్న బిజెపి అభ్యర్ధి

కురవి, నవంబర్6, ప్రభాతవార్త

డోర్నకల్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి భూక్య సంగీత నేడు కురవి ఆలయంలో భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు కురవి మండలపార్టీ అధ్యక్షుడు బుడిగె భద్రసేనగౌడ్ సోమవారం తెలిపారు. ఆయన వెంట రవి, రామోజు నాగరాజు, కొణతం పెంటయ్యలు ఉన్నారు.

## ఓటు హక్కును ప్రతిఒక్కరూ వినియోగంచుకోవాలి

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని స్వీప్ నోడల్ అధికారి, బయ్యారం తహసిల్దార్ ఇమ్మానుయేల్ అన్నారు. సోమవారం పట్టణంలోని సాహితి, ప్రభుత్వ డిగ్రీకళాశాలలతో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భావిభారత భవిష్యత్తుకు విద్యార్థులే కీలకమని అటువంటి విద్యార్థులు ఓటు హక్కును వినియోగంచుకునే ముందు సరైన నాయకుడిని ఎన్నుకోవాలన్నారు. విద్యార్థిని విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగంచుకోవడంతోపాటు చుట్టుపక్కల వారికి సైతం ఓటు విలువను తెలిపి ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలన్నారు. ఓటు కులాలకు, మతాలకు, ప్రాంతాలకు అతీతంగా వినియోగంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాస్, కళాశాలల ప్రిన్సిపల్స్, లైబ్రేరియన్ ఖాసీం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ తోర్తిజాన్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ ర్యాలీతో చీమల నామినేషన్ దాఖలు

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

ఇల్లెందు కాంగ్రెస్-ఐ నుంచి చీమల వెంకటేశ్వర్లు నామినేషన్‌ను దాఖలు చేశారు. సోమవారం పట్టణంలోని కరెంట్ ఆఫీస్ నుంచి తహసిల్దార్ కార్యాలయంకు భారీ ర్యాలీతో వచ్చారు. ఈ సందర్భంగా చీమల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ దఫా టికెట్ తనక వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గడిచిన రెండు సార్లు టికెట్ వస్తుందని ఆశించానని కానీ దక్కలేదని ఈ సారి ఖచ్చితంగా అధిష్టానం వద్ద తనపేరు పరిగణలో ఉందని అన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యేక ఓటు బ్యాంకు ఉందని ప్రజలందరూ కాంగ్రెస్‌ను గెలిపిచేందుకు సిద్దంగా ఉన్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్యారాశూట్‌లకు టికెట్ కేటాయిస్తే ఓటు వేసే పరిస్థితుల్లో లేరని ఈ విషయాన్ని ఇప్పటికే రాష్ట్ర, కేంద్ర పెద్దలకు తెలియజేశామన్నారు.

ఎన్డీ పార్టీ అభ్యర్థి నామినేషన్ దాఖలు..

ఎన్డీ పార్టీల అభ్యర్థి మెకాళ్ల కృష్ణ సోమవారం నామినేషన్‌ను వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఎన్డీ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలతో రాష్ట్ర ప్రజలకు ఒనగూరిందేమీ లేదని అన్నారు. హామీలకే తప్ప వాటి అమలుకు మాత్రం ప్రజలు నోచుకోవడం లేదని అన్నారు.

## గ్రామాల్లో హరిప్రియ విస్తృత ప్రచారం

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

ఇల్లెందు మండలంలోని బోయితండా, మాణిక్యారం, మసివాగు తదితర గ్రామాల్లో ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియహరిసింగ్ నాయక్ గెలుపుకై విస్తృత ప్రచారం నిర్వహించారు. గడపగడపకు తిరుగుతూ బీఆరెస్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోను వివరిస్తూ ప్రచారం కొనసాగించారు. ప్రజలందరూ బీఆర్ఎస్‌ను ఆశీర్వదించి అభివృద్ధి ప్రధాత కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు ఇల్లెందులో బీఆర్ఎస్ కారుగుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటి ఫలాలను అర్హులైన వారందరికీ అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ కార్డులు కేవలం అభూతకల్పనని వాటిని నమ్మి పోసపోవద్దని పేర్కొన్నారు. ఇల్లెందు ప్రాంత ప్రజలు ఎంతో చైతన్యవంతులని అభివృద్ధికి పట్టం కట్టాలని కారుగుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ప్రచారంలో బాగంగా ఎన్డీకి చెందిన 25కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు.



## అతిథి అధ్యాపక దరఖాస్తులకు ఆహ్వానం

మరిపెడ, నవంబర్6, ప్రభాతవార్త

మరిపెడ ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు ఎకనామిక్స్ బోదించుటకు గాను అతిథి అద్యాపకుల కొరకు ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.కవిత సోమవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. పిజిలో సంబందిత సబ్జెక్టులో 55శాతం మార్కులు, నెట్, సెట్, పిహెచ్‌డి కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడునని తెలిపారు. ఇట్టి ధరకాస్తుకు నవంబర్ 7 మంగళవారం సాయంత్రం 4.30గంటల లోపు కళాశాలలో సమర్పించాలన్నారు. లేనియెడల 8న ఉదయం 10గంటల లోపు మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేరుగా ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ధరకాస్తు దారులందరికి మానుకోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నవంబర్ 8 బుధవారం ఉదయం 10.30గంటలకు ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు.

## ఒక్క అవకాశం ఇస్తే చాలు -స్వతంత్ర్య అభ్యర్ధి భూపాల్‌నాయక్




మరిపెడ, నవంబర్6, ప్రభాతవార్త

డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఒక్కసారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి పథంలో నడిపిస్తానని కిసాన్ పరివార్ అధినేత, స్వంతంత్ర్య అభ్యర్ధి నూనావత్ భూపాల్‌నాయక్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని స్థానిక తహశీల్దారు కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే స్థానానికి స్వతంత్ర్య అభ్యర్ధిగా నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డోర్నకల్ నియోజకవర్గంలో అధికశాతం గిరిజనులు, నిరుద్యోగులు ఉన్నందున వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. బడుగు, బలహీన వర్గాలు అభివృద్ధి చెందడానికి నా వంతు కృషిచేస్తానని అన్నారు. నా గెలుపుకు ఉద్యోగులు, ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు డి.వై గిరి, రంగన్నగౌడ్, వెంకటేశ్వర్లు, రాజేష్, వెంకన్న, వివిధ మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**-మరో నామినేషన్ ధాఖలు:**

కాగా ఎల్‌హెచ్‌పిఎస్ నాయకులు భూక్య బాలాజీనాయక్ డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే స్థానానికి స్వతంత్ర్య అభ్యర్ధిగా నామినేషన్ దాఖలు చేశారు.

## భూపాల్‌నాయక్‌పై కేసు నమోదు

మరిపెడ, నవంబర్6, ప్రభాతవార్త



మరిపెడలో స్వతంత్ర్య అభ్యర్ధి భూపాల్‌నాయక్ సోమవారం నామినేషన్ వేసే సందర్భంగా ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించి ఎక్కువ మందితో ర్యాలీ తీసి ప్రజలకు, ప్రయాణికులకు ఆటంకం కలిగించినందుకు గాను ఏడెల్లి వెంకన్న, భూపాల్‌నాయక్‌లపై కేసు నమోదుచేసినట్లు ఎస్సై పవన్‌కుమార్ తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రతి ఒక్కరు ఎన్నికల నియమావళిని పాటించాలన్నారు. రాజకీయ నాయకులు సభలకు, సమావేశాలకు పర్మిషన్ తీసుకొని నియమనిబందనలకు అనుగుణంగా ఉండాలన్నారు. ఎస్సై వెంట ఎస్సైలు జీనత్‌కుమార్, మౌలానా తదితరులు ఉన్నారు.

# బిజెపికి పెదగాని సోమయ్య రాజీనామా



**తొర్రూరు,నవంబర్ 06,ప్రభాతవార్త**

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెదగాని సోమయ్య,మాజీ సర్పంచ్ పెదగాని కలావతిలు పార్టీ అనుసరిస్తున్న విధానాలు నచ్చక రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.సోమవారం డివిజన్ కేంద్రంలోని ఆయన స్వగృహంలో తమ మద్దతు దారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో రాజీనామా నిర్ణయాన్ని ప్రకటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్ద కాలంగా బిజెపి అభివృద్ధికి అకింత భావంతో పని చేసి నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో పార్టీని బలోపేతం చేశామని గుర్తు చేశారు.ప్రజా సమస్యల పరిష్కారంలో ముందున్నానని బిజెపిలో బలమైన బిసినేతగా ప్రజల్లో సుస్థిరమైన స్థానాన్ని సంపాదించుకున్నానని తెలిపారు.తన కృషిని గుర్తించకుండా బిజెపి అదిష్టానం కొత్తగా వచ్చిన వ్యక్తికి పాలకుర్తి టికెట్ కేటాయించడం దారణమన్నారు.ఈ నిర్ణయం బిసీలను అణిచివేయడమెనన్నారు.తాను తన భార్య తొర్రూరు మెజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ లుగా వ్యవహారించి ప్రజాసేవ చేశామన్నారు. పదవులు ఉన్న లేకపోయిన నిత్యం ప్రజల్లోనే ఉన్నామన్నారు.పెదగాని కళావతి సోమయ్య ఫౌండేషన్ పేరుతో పట్టణంలోని పేద కుటుంబాలకు సొంత ఖర్చులతో చేయూత అందిస్తున్నా మని అన్నారు. సామాన్య పేద గీత కార్మిక కుటుంబం నుంచి వచ్చిన తాను స్వయం కృషితో అంచలంచెలుగా రాజకీయంగా ఎదగాలని తమ కృషిని బిజెపి గుర్తించక పోవడం విచార కరమని అన్నారు. త్వరలోనే భవిష్యత్తు రాజకీయ కార్యచరణ ప్రకటించి ప్రజల్లోకి వెల్లామని రాజీనామా చేసిన వారిలో జిల్లా కార్యదర్శి పరుపాటి రాంమోహాన్ రెడ్డి,ఓబిసి మోర్చ రాష్ట్ర కమిటి సభ్యుడు జలగం వెంకన్న,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మనబోయిన కుమార్, నాయకులు పైండ్ల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## రెడ్యానాయక్ చేసిన అభివృద్ధే గెలిపిస్తుంది

**నర్సింహులపేట,నవంబర్ 6,ప్రభాతవార్త**



డోర్నకల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా రెడ్యానాయక్ నేటి వరకు చేసిన అభివృద్ధి పనులే తిరిగి డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉన్న రెడ్యానాయక్‌ను గెలిపిస్తాయని జిల్లా నాయకులు కిషన్‌నాయక్ అన్నారు. సోమవారం మండలంలోని గోల్‌బొడ్కాతండాలో రెడ్యానాయక్ గెలుపుకోసం ఇంటింటి ప్రచారం నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ....ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమపథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచామని కేవలం ఎన్నికలప్పుడే గ్రామంలో పర్యటించి మాయమాటలు చెప్తున్న పార్టీలను పట్టించుకోవద్దన్నారు.ఎన్ని పార్టీలు ఏకమైన రాబోవు ఎన్నికల్లో మూడోసారి ముఖ్యమంత్రిగా కేసిఆర్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

## పైప్‌లైన్ లీకేజి పట్టించుకోని అధికారులు

**చెన్నారావుపేట, నవంబర్ 6, ప్రభాతవార్త**



త్రాగునీటి పైప్‌లైన్లు లీకై రోజులు గడుస్తున్నా అధికారులు గానీ, గ్రామ పంచాయతీ గాని పట్టించుకోవడం లేదని మండలంలోని చెన్నారావుపేట గ్రామ శివారు ఈర్యతండావాసులు ఆరోపిస్తున్నారు. నివాసాల మధ్యలో మూడు నెలలుగా పైప్‌లైన్ పాడైందన్నారు. దీంతో అట్టి నీరంతా సమీపంలో నిలిచిపోయి చెరువులు, కుంటలను తలపిస్తుందంటున్నారు. అంతేగాక నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు, ఈగలు వృద్ధి చెంది వ్యాదుల భారిన పడుతున్నామంటున్నారు. లీకై తాము ఇబ్బందులు పడుతున్నా ఎవరు పట్టించుకోవడం లేదంటున్నారు. పలుమార్లు గ్రామ పంచాయతీలో చెప్పిన ఎలాంటి మరమ్మత్తు చర్యలు తీసుకోలేదన్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి నివారణ చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. కాగా పైప్‌లైన్ల లీకేజిల నివారణకు వెంటనే చర్యలు తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శి రాజేందర్ ప్రభాతవార్తతో పేర్కొన్నారు.

## గుడుంబా తయారి సామాగ్రి పట్టివేత

**నెక్కొండ, నవంబర్ 6, ప్రభాతవార్త**

మండలంలోని గుండ్రపల్లి రోడ్డులోని రైల్వేలైన్ పక్కన దాచి ఉంచిన సుమారుగా నాలుగు క్వింటాళ్ల బెల్లం, 40 కేజీల పట్టికను స్వాధీన పరుచుకొని ఇట్టి బెల్లం పట్టికను మహారాష్ట్ర నుండి తీసుకొచ్చిన టీక్యతండా గ్రామానికి చెందిన జాటోతు మమతను పట్టుకొని ఆమపై కేసు నమోదు చేసి సుమారు 1,64,000 రూపాయల బెల్లం పట్టికను స్వాధీనం పరుచుకొని నిందితులపై కేసు నమోదు చేశారు.

## పద్మశాలీ కార్తీకమాస వనబోజనాలకు సహకరించాలి

### పద్మశాలీ గౌరవ అధ్యక్షులు కుసుమ సతీష్ బాబు

**వరంగల్ నవంబర్ 06 ప్రభాతవార్త:**

ప్రతీ ఏడాది అంగరంగ వైభవంగా వరంగల్ ఉమ్మడిజిల్లా పద్మశాలీల ఆధ్వర్యంలో నిర్వహించే కార్తీకమాస వనబోజనాలకు పద్మశాలీ కులబాంధవ్యులు విజయవంతం చేయాలని పద్మశాలీ గౌరవ అధ్యక్షులు కుసుమ సతీష్ బాబు అన్నారు. ఈ సంధర్భంగా పద్మశాలీ నాయకులతో నగరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రతీ ఏటా ఆచారంగా వస్తున్న కార్తీకమాస వనబోజనాలకు వాణిజ్య వ్యాపార ఉద్యోగ, పార్టీలకు అతీతంగా సహకరించాలని అన్నారు. ఈ కార్తీకమాస వనబోజనాలకు సమారుగా ఐదువేల మంది కుల బాంధవ్యులు వచ్చే అవకాశం ఉందని సమిష్టి కృషితో ముందుకు వెల్లాలని అప్పుడే అన్నిరంగాల్లో రాణించే అవకాశం ఉందని అన్నారు. పద్మశాలీ నాయకులు మేధావులు పాత్రికేయులు ప్రతి ఒక్కరూ సహకరించి పద్మశాలీ కులభాందవ్యులు సకుటుంబ సమేతంగా తరలి వచ్చి వనబోజనాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఉమ్మడిజిల్లా కోఆర్డినేటర్ వడ్నాల నరేందర్, పట్టణ అధ్యక్షులు డిఎస్ మూర్తి, ప్రదాన కార్యదర్శి గోరంట్ల రాజు, సభ్యులు భైరి శ్యాంసుందర్, సామల శ్రీధర్, తుమ్మ రమేశ్, నందల చందర్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరికలు

**ఇనుగుర్తి, నవంబర్ 6, ప్రభాతవార్త**



మండలంలోని మర్రికుంట తండాలో బిఅర్ఎస్ నుండి కాంగ్రేస్‌లో చేరికలు చేరినట్లు మండల కాంగ్రేస్ అధ్యక్షులు కూరెల్లీ సతీష్ తెలిపారు.సోమవారం మండలంలోని చిన్ననాగారం శివారు పంతుల తండ,మిర్యా తండాలో మండల పార్టీ అధ్యక్షులు సతీష్‌తోపాటు జిల్లా ప్రచార కోఆర్డీనేటర్ భైరు అశోక్‌తో కలిసి కాంగ్రేస్ పార్టీ 6 గ్యారెంటీలను వివరిస్తూ ఇంటింటి ప్రచారం కార్యక్రమం నిర్వహించారు.ప్రచారంలో బాగంగా మండలంలోని మర్రికుంట తండాకు చెందిన బిఅర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు కిషన్‌నాయక్,నాయకులు గుగులోతు శ్రీనివాస్, వార్డు సభ్యులు గుగులోతు రాజశేఖర్,భూక్య సోమ్లా,భూక్య శ్రీనుతోపాటు 40మంది కాంగ్రేస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షులు గుగులోతు శంకర్,ప్రధాన కార్యదర్శి వెంకన్న, భూక్య భద్రు, మల్సుర్,స్వరూప,మంగమ్మ,వినోదలతోపాటు పలువురు పాల్గొన్నారు.

## రెడ్ డ్రాప్ పురస్కారం అందుకున్న పల్లె రాజిరెడ్డి

**జఫర్‌గడ్, నవంబరు 6 ప్రభాతవార్త :**



జఫర్‌గడ్ మండలం కూనూరు గ్రామానికి చెందిన సామాజిక సేవకులు పల్లెరాజిరెడ్డికి ఉత్తమ రక్తదాత అవార్డును అనంతపూర్ జిల్లా గుంతకల్ పట్టణంలో రెడ్‌డ్రాప్ సేవాసమితి 12వ వార్షికోత్సవం పురస్కరించుకుని అవార్డులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్‌టీసీ సంస్థ ఎండి ఐపీఎస్ వి.సీ. సజ్జన్నార్, డీజీపీ నర్సింగప్ప చేతుల మీదుగా 36సార్లు రక్తదానం చేసినందుకు గాను తెలంగాణ ప్రాణదాత సంస్థ ఫౌండర్ మహ్మద్ బాబు జాన్‌భాయ్ రాష్ట్రస్థాయి విశిష్ట ప్రాణదాత పురస్కారం అవార్డుతో అత్యంత ఘనంగా సన్మానం చేశారు. ఈసందర్భంగా తెలంగాణ ప్రాణదాతల సహకారంతో రాష్ట్రస్థాయిలో స్వచ్ఛంద ప్రాణదాతలకు అంకితం ఇస్తున్నట్లు తెలిపారు. ఈ అవార్డుకు ఎంపిక చేసిన రెడ్‌డ్రాప్ సంస్థ వ్యవస్థాపకులు వారి బృందానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ అవార్డు రావడంపట్ల రాజిరెడ్డిని పలువురు అభినందించారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు

**తొర్రూరు,నవంబర్ 06,ప్రభాతవార్త,**



తొర్రూరు మున్సిపాలిటి 14 వార్డుకు చెందిన బిఆర్ఎస్ ఉపాధ్యాక్షుడు పనికర రమేష్‌తో పాటు వారి బృందంతో పాటు 10వ వార్డు బిఆర్ఎస్ సోషల్ మిడియా కోఆర్డినేటర్ బొమ్మగాని మహేష్‌చంద్ర గౌడ్,జలగం సాయికుమార్, తదితరులు కాకిరాల హరిప్రసాద్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు.అదేవిధంగా మండంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన బేడ బుడగ జంగాల సంఘం సభ్యులు పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తిలో ఎర్రబెల్లి సన్నిహితులు ఒక్కొక్కరుగా పార్టీ విడుతురన్నారు. పార్టీలోకి చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని ప్రతి ఒక్కరూ సైనికుల వలె పని చేసి పాలకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని రెడ్డి గెలుపుకు కృషి చేయాలని కోరారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు సోమరాజశేఖర్, నాయకులు మద్దం విక్రమ్ రెడ్డి,ముద్దసాని సురేష్ తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ప్రజలందరికి సమన్యాయం

## మానుకోట అభ్యర్థి మురళీనాయక్

**గూడూరు, నవంబర్ 6, ప్రభాతవార్త**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితేనే ప్రజలందరికీ సమన్యాయం జరుగుతుందని, బడగు బలహీన వర్గాల పార్టీగా ఉన్న కాంగ్రెస్ ద్వారానే అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ మానుకోట అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ మురళీనాయక్ అన్నారు. తన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన సోమవారం మండలంలోని ఊట్ల, మట్టెవాడ, మచ్చర్ల, కొంగరగిద్ద, ఎర్రకుంటతండా, కొల్లాపురం, జగన్నాయకుల గూడెం, జంగుతండా, దుబ్బగూడెం, గోవిందా పురం గ్రామాల్లో పర్యటించి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజలు బాగుపడింది ఏమీలేదన్నారు. పేదవాడి పరిస్థితి ఎక్కడవేసిన గొంగళిలాగే ఉందన్నారు. నీళ్లు నిధులు నియామకాల కోసం ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోరకున్న తెలంగాణ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా సోనియాగాంధీ చొరవతో ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజలు ఆశించిన ప్రయోజనాలు పొందలేకపోయారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలతో సిఎం కెసిఆర్‌కు వణుకు పుట్టిందన్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే నాయకత్వంలో మానుకోట నియోజకవర్గంలో అభివృద్ధి జరగలేదన్నారు. సంక్షేమ పథకాలు అర్హులైన లబ్దిదారులకు అందలేదన్నారు. ఈసారి భారీ మెజారిటీతో తనను గెలిపిస్తే మానుకోట నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. స్థానికుడినైన తన కుటుంబం మొదటి నుండి రాజకీయ కుటుంబమన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే తుక్కుగూడ సభ ద్వారా ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తుందన్నారు. బిఆర్ఎస్ ఈ ఎన్నికల్లో మరోమారు తమ మాయమాటలతో మోసం చేసే ప్రయత్నం చేస్తున్నదన్నారు. ప్రజలు వారి మాటలు నమ్మి గోతిలో పడొద్దన్నారు. సోమవారం ఉదయం మండలంలోని సీతానాగారం గ్రామంలో మాజీ ఎంపిటిసి కొమాండ్ల రమణారెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్‌పార్టీలో చేరికల సందర్భంగా మరళీనాయక్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. కాగా ప్రచారం సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల నుండి 700 మంది కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆ పార్టీ నాయకులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి, రమేష్‌చందర్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, చిట్టె వెంకటేశ్వర్లు, బొల్లికొండ మధు, హెచ్చు శివకృష్ణ, వాంకుడోతు కొమ్మాలు, నరేష్‌రెడ్డి, వీరస్వామి, అమరేందర్‌రెడ్డి, బాసు, సాగర్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే

## ములుగు బిఆర్ఎస్ అభ్యర్థి నాగజ్యోతి

**గంగారం, నవంబర్ 6, ప్రభాతవార్త**

రాష్ట్రంలో ఈ సారి కూడా కెసిఆర్ ప్రభుత్వమే ఏర్పాటవుతున్నదని, బిఆర్ఎస్‌వైపే ప్రజలు తమ మొగ్గు చూపుతున్నారని ములుగు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి, జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి అన్నారు. గంగారం మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం నాగజ్యోతి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. మండలంలోని దుబ్బగూడెం గ్రామం నుండి మొదలైన ర్యాలీ పూనుగొండ్ల వరకు చేరుకోగా అక్కడ పగిడిద్దరాజు ఆలయంలో ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రచారంలో పాల్గొన్న నాగజ్యోతికి ఆడపడుచులు ఘనంగా స్వాగతం పలుకుతూ పూల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతి కొరకు బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. పార్టీ ప్రకటించిన మెనిఫెస్టో కూడా ప్రజల అవసరాలు, అభ్యున్నతి లక్ష్యంగా రూపొందించారన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రైతు సంక్షేమం కొరకు రైతు బంధు, రైతుబీమా అమలు చేస్తున్న ఘనత బిఆర్ఎస్‌దేనన్నారు. బిఆర్ఎస్ అధికారంలోకి వస్తే రైతుబంధు మొత్తంతో పాటు ఆసరా పెన్షన్ల మొత్తాన్ని కూడా పెంచుతుందన్నారు. రేషన్‌దుకాణాల ద్వారా సన్న బియ్యం, రూ.4 వందలకే గ్యాస్ సిలెండర్ అందిస్తుందన్నారు. దళితుల ఆర్థికాభివృద్ధి కొరకు దళితబంధు అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం మాత్రమేనన్నారు. రాబోయే ఐదేళ్ల కాలంలో ఈ పథకాన్ని మరింత విస్తరించనున్నారన్నారు. తాను గెలిస్తే ములుగు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువెళతానన్నారు. మరోసారి బిఆర్ఎస్‌పార్టీని ఆశీర్వదించి అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్కో చైర్మన్ సతీష్‌రెడ్డి, ఓడిసిఎంఎస్ వైస్‌చైర్మన్ దేశిడి శ్రీనివాస్‌రెడ్డి, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఇర్ప సూరయ్య, కార్యదర్శి ఇస్లావత్ బాలకృష్ణ, నాయకులు ఈసం సమ్మయ్య, సర్పంచ్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



### మృతుడి కుటుంబానికి పరామర్శ

మండలంలోని కామారం గ్రామంలో ఇటీవల విద్యుద్ఘాతంతో మృతి చెందిన బిఆర్ఎస్ వార్డు సభ్యుడు పెనక శంకర్‌రావు కుటుంబ సభ్యులను జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి సోమవారం పరామర్శించారు. వారికి కుటుంబానికి అండగా ఉంటామని, ఇద్దరి ఆడపిల్లల చదువు భాధ్యత తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌టీపీ మద్దతు మురళీనాయక్‌కే



**కేసముద్రం రూరల్, నవంబర్6, ప్రభాతవార్త**

వైఎస్సార్టీపి రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పిలుపు మేరకు మానుకోట నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మురళీనాయక్‌కే తమ మద్దతు ఇస్తున్నట్లు వైఎస్సార్టిపి నియోజకవర్గ ఇంచార్జి గుగులోతు రాములు నాయక్ తెలిపారు. సోమవారం మండలంలోని తౌర్యతండాలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని తండాలన్ని మూకుమ్మడిగా కాంగ్రెస్ పార్టీకి మద్ధతు పలుకుతున్నా యన్నారు. తండాలలోని గిరిజనులు బిఆర్ఎస్ నాయకుల మాయ మాటలు నమ్మడంలేదన్నారు. వైఎస్సార్‌టిపికి నియోజకవర్గంలో ప్రత్యేక ఓటుబ్యాంకు ఉందని కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి డాక్టర్ మురళినాయక్ గెలుపు నల్లేరుమీద నడకలాంటిదన్నారు. బిఆర్ఎస్ ఓటమి తప్పదన్నారు. ఈ సమావేశంలో ఆయా మండలపార్టీల అధ్యక్షులు ఎం.డి బషీర్‌ఖాన్, గుగు లోతు యాకుబ్‌నాయక్, బందెల అనిల్, గ్రామపార్టీ అధ్యక్షుడు భూక్య వీరన్ననాయక్, భూక్య రంజి, రాము, సోమ్లు, నవీన్, రాజు, నాన్కు, మండల యూత్ అధ్యక్షుడు సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడిగా రియాజ్‌ఖాన్

**కేసముద్రం, నవంబర్ 6, ప్రభాతవార్త**



యూత్‌కాంగ్రెస్ కేసముద్రం పట్టణ అధ్యక్షుడిగా మహ్మద్ రియాజ్‌ఖాన్ నియామకమయ్యారు. ఈమేరకు మండల యూత్ అధ్యక్షుడు గొల్లపల్లి మహేందర్‌గడౌడ్ సోమవారం ఈ నియామక ప్రకటన చేసారు. ఈ సందర్భంగా రియాజ్‌ఖాన్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్‌పార్టీలో పలువురి చేరిక

**కేసముద్రం, నవంబర్ 6, ప్రభాతవార్త**

బిఆర్ఎస్‌పార్టీ మండల యూత్ ఉపాధ్యక్షుడు తోట అఖిల్ ఆధ్వర్యంలో ఆ పార్టీకి చెందిన 150 మంది కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు మండలపార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కంకర అయ్యప్పరెడ్డిలు తెలిపారు. ఈమేరకు కేసముద్రంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో పార్టీలో చేరిన వారికి వీరు కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు అల్లం గణేష్, నాయకులు దస్రునాయక్, మాజీ జెడ్పీటీసి బండారు వెంకన్న, ఉపసర్పంచ్ వెంకన్న, పట్టణ అధ్యక్షుడు రావుల మురళి, మండల, జిల్లా నాయకులు పలువురు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకై ఇంటింటి ప్రచారం



**కేసముద్రం రూరల్, నవంబర్ 6, ప్రభాతవార్త**

మండలంలోని గాంధీనగర్ గ్రామపంచాయతీ పరిధిలో గల వెంకట్రాంతండా లో మహబూబాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మురళినాయక్ గెలుపు కోరుతూ ఆరు గ్యారెంటిలను ప్రజలకు వివరిస్తూ యూత్ కాంగ్రెస్ నాయకులు భూక్య రాంచంద్రునాయక్ ఆధ్వర్యంలో సోమవారం గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాద్యమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటి పథకాలను వెంటనే అమలు చేస్తామని తెలిపారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో చేతిగుర్తుకు ఓటు వేసి డాక్టర్ మురళీనాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్‌కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు భూక్య మల్సూర్‌నాయక్, గ్రామపార్టీ అధ్యక్షుడు బొడకుంట్ల వేణు, భూక్య జగన్‌నాయక్, శ్రీను, రాంరెడ్డి, వెంకట్‌రెడ్డి, వెంకన్న, చిన్నవెంకన్న, హరిసింగ్, వీరన్న, బాలాజీ, బలరాం, భీమా, లక్‌పతి, పిర్య, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతకుటుంబానికి గౌడసంఘం ఆర్థికసాయం

**కేసముద్రం రూరల్, నవంబర్ 6, ప్రభాతవార్త**

మండలంలోని కల్వల గ్రామానికి చెందిన గౌడసంఘానికి వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న ఉప్పలయ్య ఇటీవల మరణించగా గౌడసంఘం ప్రతినిధులు రూ.40వేల ఆర్థికసాయాన్ని అతని కుటుంబ సభ్యులకు అందజేశారు. చిన్న నాటి నుండి గౌడసంఘానికి పనిచేస్తున్న ఉప్పలయ్య మరణించడం బాధాకరం అని వారు విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గౌడసొసైటి గ్రామ అధ్యక్షుడు ఓరుగంటి వెంకన్న, మాజీ సర్పంచ్ చింతనూరి పెద్దవెంకన్న, కెజికెఎస్ జిల్లా నాయకులు మోడెం వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపిపి మూరుగుండ్ల అనంతరాములు, సంఘం సభ్యులు సాయిలు, నారాయణ, యాదగిరి, చిన్నవెంకన్న, శ్రీనివాస్, బిక్షం, యాకయ్య, రవి, యుగేందర్, వెంకన్న, కొమురయ్య, అబ్రహం, జల్లె ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.



# పోలింగ్ కేంద్రాల పేర్లను నిశితంగా పరిశీలించాలి

**మొదటి పేజి తరువాయి :**

ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా అన్నారు. సోమవారం సమీకృత కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్ర పోలింగ్ కేంద్రాలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడారు. జిల్లాలో ఉన్న పోలింగ్ కేంద్రాల పేర్లు, చిరునామాలను నిశితంగా పరిశీలించాలని, ఎక్కడైనా పొరపాట్లు ఉంటే వాటిని సరిచూసుకునేందుకు ఎన్నికల కమీషన్ అవకాశం కలిపించిందని అన్నారు. భూపాలపల్లి



అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఉన్న 8మండలాల్లో 317పోలింగ్ కేంద్రాలు ఉన్నాయిన, మంథని నియోజక వర్గంలోని 5మండలాలలో 130 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, వీటిని అన్ని రాజకీయ పార్టీలకు అందిం చామని, పోలింగ్ కేంద్రాల పేర్లు సవ రించాల్సిన అవసరం ఉంటే వెంటనే సంబంధిత మండల తహ శీల్దార్‌కు సమాచారం అందించా లన్నారు. పోలింగ్ నాడు ఓటరు సరైన పోలింగ్ కేంద్రానికి చేరుకునే విధంగా సహకారం అంది ంచేందుకు ఓటర్ స్లిప్పుల పంపిణీ పకడ్బందీగా జరిగేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. ఈసమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, తాసీ ల్దార్‌లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతి నిధులు, సంబంధిత అధికారులుపాల్గొన్నారు.

# భారాస'తోనే సుస్థిర పాలన

**మొదటి పేజి తరువాయి :**

ఇచ్చి తిలకం దిద్దుతూ ఘనంగా స్వాగతం పలికారు. కోలాటం ఆటలు, డప్పు చప్పుళ్లతో గ్రామాలు మారు మోగాయి. ఈసందర్భంగా ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి మాట్లాడారు. సమైక్యాంధ్రా పాలనలో తెలంగాణ ప్రజలు అభివృద్ధికి నోచుకోక గోసపడినట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం సిఎం కేసిఆర్ ప్రజా సంక్షేమం కోసం అనేక పథకాలను రూపొందించి అమలు పరిచినట్లు నిధులు, నీళ్ల, నియా మాకాల కోసం సాగిన పోరాటంలో ప్రాణాలను పణంగా పెట్టి రాష్ట్రాన్ని సాధించుకున్నారని గుర్తు చేశారు. అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని స్పష్టం చేశారు. తొమ్మిదిన్నర ఏండ్ల కాలంలో హైదరాబాదు నగ రంలో అనేక



కంపెనీలను ఏర్పాటు చేసి మలేషియా, సింగపూర్‌లా తయారు చేసి, యువతకు ఉపాధి అవకా శాలు కల్పించిన ఘనత రాష్ట్ర ప్రభు త్వానికి దక్కుతుందని పునరు ద్ఘాటించారు. పట్టణాలతో పాటు గ్రామాల అభివృద్ధి కోసం కోట్లాది నిధులు కేటాయించి ఒప్రణాళిక ప్రకారం అభివృద్ధి పథంలో నింపారని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో అంతర్గత రోడ్ల నిర్మాణంతో పాటు, ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డ్‌లు, స్మశాన వాటికలు, పారి శుధ్య కార్య క్రమాలు చేపట్టడం జరిగిందని చెప్పారు. తాగు, సాగునీటి రంగాలకు అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చి కాళేశ్వరం లాంటి భారీ ప్రాజెక్టును నిర్మించి,



ప్రతి గ్రామానికి స్వచ్ఛమైన గోదావరి జలాలను అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలకు తెలంగాణ రాష్ట్రం రోల్ మోడల్‌గా నిలిచిందని కొని యాడారు. భారాస మేనిఫెస్టోలో రైతులకు, నిరుపేదలకు, మహి ళలకు, వృద్ధులకు, విక లాంగులను దృష్టిలో పెట్టుకొని తయారు చేయడం జరిగిందని తెలిపారు. అన్ని రంగాల ప్రజలను ఆర్థికంగా అభివృద్ధి చేయడం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. సిఎం కేసిఆర్ సహ కారంతో నియోజక వర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. మోసపూరిత హమీలతో వస్తున్న కాంగ్రెస్, బిజేపి పార్టీల నేతలను నమ్మి మోస పోవద్దని తెలిపారు. ఆపార్టీలకు రాష్ట్రంలో నూకలు చెల్లాయని ఎద్దేవా చేశారు. అభివృద్ధి చేసిన భారాసకు ఓటు అడిగే హక్కు ఉటంఉందని స్పష్టం చేశారు. ఆపార్టీలను తిప్పకొడుతూ మరోసారి తనకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపిపి దావు వినోద-వీరారెడ్డి, జడ్పీటీసీ గొర్రె సాగర్, పిఏసిఎస్ ఛైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు మడికొండ రవీందర్ రావు, వైస్ ఎంపిపి రాంబాబు, పిఏసిఎస్ వైస్ ఛైర్మన్ గణపతి, జిల్లా, మండల నాయకులు పిట్ట సురేష్ బాబు, రామచందర్, దొడ్డి శంకర్, ఎండి రబ్బాని, ఏలేటి రాజు, చింతల సుమన్, రాసూరు మొగిలి, సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## ఫారం 12డి పొందేందుకు నేడే చివరితేది

*మహబూబాబాద్, నవంబర్6, ప్రభాతవార్త*



దివ్యాంగులు, వయోవృద్ధులు ఫారం 12డి పొందేందుకు నేడు చివరి తేది అని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక తెలిపారు. సోమవారం ఐడిఓసిలోని కలెక్టర్ సమావేశమందిరంలో 12డి ఫారం పంపిణీపై సంబందిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటుహక్కు వినియోగించుకోలేక పోతున్న దివ్యాంగులకు, 80 సంవత్సరాలు దాటిన వయోవృద్ధులకు ఇంటి నుండే ఓటుహక్కు వేసుకునే విధంగా భారత ఎన్నికల సంఘం ఫారం 12డి అందించేందుకు నేటితో గడువు ముగియనున్నందున తప్పనిసరిగా వినియోగించుకోవాలన్నారు. 12డి ఫారం పొందిన వారి పేర్లు ఓటర్ నివేదికలో మార్కింగ్ చేయ బడుతుందని పోలింగ్ కేంద్రాలకు ఎట్టి పరిస్థితుల్లో రాకూడదని 12డి ఫారం జారీ చేసిన తర్వాత పోలింగ్ కేంద్రాలలో ఓటువేసే హక్కు ఉండదని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో దివ్యాంగులకు, వయోవృద్ధులకు కల్పిస్తున్న సౌకర్యాలపై ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు. కరపత్రాలు ముద్రించి ప్రచార కార్యక్రమాలు విస్తృతంగా చేపడుతామన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌డిఓ సన్యాసయ్య, జిల్లా మహిళ సంక్షేమ అధికారిని వరలక్ష్మి, డిసిఓ కుర్షిద్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్నను దర్శించుకున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

*ఐనవోలు,నవంబర్06,ప్రభాతవార్త*



ప్రముఖ శైవక్షేత్రమైన ఐలోని శ్రీమల్లికార్జునస్వామి దేవాలయాన్ని రాష్ట్ర పంచాయితీరాజ్‌శాఖ మం త్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సోమవారం సందర్శించి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును ఆలయ సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు. సా ్వమివారిని దర్శించుకున్నాక శేషవస్త్రాలు బహుకరించి తీర్ధప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ప్రతి సారి మల్లికార్జున స్వామి వారిని దర్శించుకొని ఆశీస్సులు తీసుకున్న అనంతరం మంత్రి నామినేషన్ వేస్తూ ఉంటారు. అందులో భాగంగానే స్వామివారిని దర్శించు కున్నారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, ఎంపీపీ మార్నేని మధుమతి, సర్పంచ్ జన్ను కుమారస్వామి, మండల రైతుబంధు సమితి కో-ఆర్డినేటర్ మునిగాల సమ్మయ్య, నందనం సొసైటీ వైస్ చైర్మన్ తక్కలపల్లి చందర్‌రావు, నాయకులు కొత్తూరి మధుకర్ తదితరులు ఉన్నారు.

# కేసిఆర్‌ను గద్దెదింపడానికే కాంగ్రెస్‌కు మద్దతు

## -టిజెఎసి రాష్ట్ర అధ్యక్షుడు కోదండరామ్

*నర్సంపేట, నవంబర్ 6, ప్రభాతవార్త*

రాష్ట్రంలో నియంతృత్వ పాలన కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి కేసిఆర్ నుంచి విముక్తి పొందడానికే కాంగ్రెస్ జన సమితి కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫేసర్ కొదండరామ్ అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రముఖ న్యాయవాది అంబటి శ్రీనివాస్ ఇంట్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణలో నీల్లు నిధులు నియామకాలు వస్తాయని అనుకుంటే రాష్ట్రాన్ని పాలిస్తున్న బిఆర్ఎస్ నాయకులు తమ సొంత లాభాల కోసమే పనిచేస్తున్నారని రాష్ట్రంలో ప్రజాస్వామ్య విలువలు పడిపోతున్నాయని రాజ్యాంగాన్ని అపహాస్యం పాలు చేస్తున్నారని నిరంకుష పాలన కొనసాగుతుందని అన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు, మేదావులు, పౌరసమాజం మార్పును కోరుకుంటుంది కాబట్టి వారి ఆశయాలకు అనుగుణంగానే టిజెఎస్ ముందుకు పోతుందన్నారు. ప్రజాస్వామ్య దేశంలో నిరసన వ్యక్తం చేసే స్వేచ్ఛ కూడా ఈ రాష్ట్రంలో లేదన్నారు. ఆర్మూల్, సాగర్‌లో రైతులు నిరసన చేస్తుంటే బిఆర్ఎస్ ప్రభుత్వం సెక్షన్ 30, 144 అమలు చేసి రైతులపై లాఠీచార్జి చేసిందన్నారు. అదేవిధంగా సెక్షన్ 151ని అమలు చేస్తూ ఎటువంటి సమాచారం లేకుండానే నిరసన కారులను అరెస్టు చేస్తుందన్నారు. ఎన్నో ఏండ్ల నుంచి నిరసనలు, ఆందోళనలకు వేదిక అయిన ధర్నా చౌక్‌ను ఎత్తివేయడం కేసిఆర్ నిరంకుశపాలనకు నిదర్శనమన్నారు. రాష్ట్రంలో ఆర్థిక రాజకీయాల రంగాల అనుబంధాలను దుర్వినియోగం చేస్తు న్నారని తెలంగాణను పాలించే హక్కు నాకే ఉందంటూ కేసిఆర్ చుట్టు ఉన్న వారు మాఫియా గ్యాంగ్‌ల తయారై దోపిడి పాలన చేస్తూ ప్రభుత్వ స్థలాలు ఖాళీగా ఉన్న స్థలాలను కబ్జా చేస్తూ ఆస్తులను కూడబెట్టుకుంటున్నారే తప్పా ప్రజలకు ఎలాంటి మేలు చేయడం లేదన్నారు. ఇలాంటి దోపిడి పాలనను అంతం చేసేందుకు ప్రజలు సహకరించాలన్నారు. 180 టీఎంసి



సామార్థ్యంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా కనీసం 100 టీఎంసీల నీటిని కూడా వాడుకోలేదన్నారు. రూపాయలు 75వేల కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టును రూపాలు లక్ష50వేల కోట్లకు అంచనా పెంచి అవినీతికి పాల్పడ్డారన్నారు. దేశ చరిత్రలో ఎక్కడ లేనివిధంగా నాలుగేళ్లకే మేడిగడ్డ ప్రాజెక్టు కృంగిపోవడం కోట్ల విలువ చేసే ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశాడన్నారు. తెలంగాణ వికాసం కోసమే కేసిఆర్ పాలనను అంతం చేసి కాంగ్రెస్‌తో జతకట్టామన్నారు. ధరణి పోర్టల్ కేసిఆర్‌కు కుంకుమ బరణిగా మారిందని ధరణిలో లోపాలు ఉన్నా యని దానిని సవరించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసినప్పటికి కేసిఆర్ పట్టించు కోలేదన్నారు. ప్రజాస్వామిక తెలంగాణ ప్రజల పరిరక్షణ కోసమే కాంగ్రెస్‌తో ఒప్పందం చేసుకొని శరతుల ప్రకారం సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం రాష్ట్ర వ్యాప్తంగా టిజెఎస్ ప్రచారం చేస్తుందన్నారు. ఈ సమవేశంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అంబటి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు ఎస్‌కే. జావిద్, విద్యావంతుల వేదిక రాష్ట్ర కన్వీనర్ అంబటి నాగయ్య, బొనగాని రవీందర్, బైరి రమేష్, కనుకన్న, యాకుబ్, తదితరులు పాల్గొన్నారు.